నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 19 జనవరి 2026
పేజీలు 18



# నాలుగో సింహాం ఆన్ డ్యూటీ..

నేర నియంత్రణలో ఎస్పీ మార్క్

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం



నీతికి న్యాయానికి ధర్మానికి కనిపించే మూడు సింహాలు చిహ్నాలు అయితే కనిపించని ఆ నాలుగో సింహమే రా పోలీస్ అంటూ ఓ సినిమాలో డైలాగ్ ఉంది. ఇది నిజమే.. కనిపించని ఆ నాలుగో సింహం కరెక్ట్ గా డ్యూటీ చేస్తే శాంతి భద్రతలు అదుపులో ఉండడమే కాదు నేరం చేసేందుకూ ,వాటిని ప్రోత్సహించేందుకు కూడా ఎవరైనా జంకుతారు. ఉన్నతాధికారుల నుంచి సహకారం అందాలే గాని ఎక్కడికక్కడ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కిందిస్థాయి పోలీసులు కూడా ఎక్కడా తగ్గేదే లేదంటూ దూసుకుపోతుంటారు.

బుక్కపట్నం/పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్





ప్రస్తుతం జిల్లాలో అదే ట్రెండ్ నడుస్తోంది. ఎక్కడ తప్పు జరిగినా తక్షణమే నిందితులను అరెస్టు చేయడం, పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిత్యం పోలీసు నిఘా కొనసాగుతుండడంతో నేరాలకు చెక్ పడుతోంది. నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాలో నేర నియంత్రణకు ఎస్పీ సతీష్ కుమార్ తీసుకుంటున్న చర్యలు నేరస్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి.

## నేరస్తులను రోడ్ల పై నడిపిస్తున్న తీరు ట్రెండింగ్ ....

ఇటీవల తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గర్భిణీని కాలితో తన్నిన ఘటనను సీరియస్ గా తీసుకున్న పోలీసు బాస్ పోలీసు మార్క్ ట్రీట్మెంట్ ఇప్పించి తప్పు చేస్తే ఎలా ఉంటుందో రోడ్లపై నడిపించి తన ట్రెండ్ ఏంటో తెలియజేశారు. ఈ ఘటనకు సంబంధించి రాజకీయ వివాదం తలెత్తినా పోలీసులు అనుసరించిన పద్ధతులను సామాన్య పౌరులు



ప్రశంసించారు. అంతేకాదు జిల్లాలో ఇటీవల జరిగిన హత్య కేసు ఘటనల్లోనూ, గంజాయి నిందితులను రోడ్లపై నడిపించిన తీరు తప్పు చేస్తే పోలీసులు ఎలా ఉంటారు తెలియజేసింది.

04



మన పల్లె- మననీరుతో

# భూగర్భ జలాల పెంపే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన పల్లె- మననీరు ద్వారా జిల్లాలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలను అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి మండలంలోని పెడబల్లిలో ఆదివారం డ్వామా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'మన పల్లె--మన నీరు' కార్యక్రమాలను ఎమ్మెల్యే పల్లె సింధూరతో కలిసి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. గ్రామంలోని రైతు నరేష్ నాయక్ పొలంలో ఫారం ఫండ్ పనులకు భూమి పూజ

మిగతా 2లో

నేడు యోగివేమన

# జయంతి వేడుకలు

భారీగా జయంతి వేడుకలు ఏర్పాట్లు పూర్తి

జయంతి వేడుకలకు పెద్దఎత్తున తరలిరానున్న భక్తులు, ప్రజలు

అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన వేమన ఆలయం

హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం, గాండ్లపెంట మండలం కటారుపల్లి నందు నేడు సోమవారం 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలకు స్థానిక శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని, అవసరమగు భోజన సదుపాయం, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించి, ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ, పంచాయతీ,పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ వెంకటరత్నం,తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓలు సునీతమ్మ, పద్మనాభరెడ్డి, కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి,

02







# ఆయురారోగ్యాలకు అభయం..

## బూదగవి సూర్యనారాయణ ని దర్శనం

ఆదిత్యునికి హనుమంతుని సాష్టాంగ నమస్కారం ఆలయ ప్రత్యేకత

దక్షణాది ముఖముగా వెలసిన ఏకైక దేవాలయం

రాష్ట్రంలో రెండవది, దక్షిణ భారతదేశంలో మూడవది

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి భక్తుల చేత విశేష పూజలు అందుకుంటూ, వారి పాలిట కొంగుబంగారంగా భక్తుల ఆయురారోగ్యాలకు అభయమిస్తూ విరాజిల్లుతున్నారు. ఆదివారం సూర్యోదయం నుంచి నిర్ణీత సమయంలో ఆధితుణ్ణి దర్శించుకుంటే సర్వరోగాలు నయమై ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి ఆదివారం నిత్య పూజలు నిర్వహించుట ఇక్కడి ఆలయ ప్రత్యేకత. అనంతపురం జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి

మిగతా 4లో

## నేడు యోగివేమన జయంతి వేడుకలు

›› మొదటి పేజీ తరువాయి



సిఐలు నాగేంద్ర, నిరంజన్ రెడ్డి, ఎస్సై సుమతి, ఎంపీపీ గజ్జల సోమ శేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ గొద్దు వెలగల ప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నరసింహులు (చిన్నోడు), దాసి రెడ్డి, డీలర్ కేశవరెడ్డి, హేమంత్ రెడ్డి, ఐటీడీపీ కో కన్వీనర్ నాగరాజు, బోర్ వెల్స్ రవి, హరి ప్రసాద్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది కృష్ణప్ప, అమినుల్లా, వెంకట రమణ, మల్లికార్జున రెడ్డి,పంచాయతీ సిబ్బంది హరిప్రసాద్, శివమూర్తి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దాదాపు పది వేల మంది హాజరు వేమన జయంతి వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి ప్రముఖులు, ప్రజలు దాదాపు పదివేల మంది హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పార్కింగ్ట్రాఫిక్ సమ స్య లు తలెత్తకుండా డిఎస్పి శివ నారాయణస్వామి ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐల తో నాలుగు ఐదు చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగింది. భోజన సదుపాయం వేమన జయంతి వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు, ప్రజలకు భోజనం ఏర్పాట్లను చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

## మన పల్లె- మననీరుతో భూగర్భ జలాల పెంపే లక్ష్యం

›› మొదటి పేజీ తరువాయి

నిర్వహించి, నీటి సంరక్షణ పనులకు శ్రీకారం చుట్టారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచడమే 'మన పల్లె-- మన నీరు' కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. జిల్లాలో ఫారం ఫండ్, ఫీడర్ చానల్స్, ఖండిత కందకాలు, బౌండరీ ట్రెంచెస్ వంటి పనులు చేపట్టడం ద్వారా నీటి సంరక్షణ చర్యలు బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 47 భూగర్భ జల ఫిజియోమీటర్ల ద్వారా పరిశీలించగా 32 మండలాల్లో 28 మండలాల్లో భూగర్భ జల మట్టం తగ్గినట్లు గుర్తించినట్లు తెలిపారు. భూగర్భ జల మట్టం తగ్గితే వ్యవసాయం, త్రాగునీరు, పశువుల అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. నీటి ప్రతి బొట్టు అమూల్యమని ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 3,200 పనులు మంజూరు చేశామని అవసరమైతే మరిన్ని పనులు కూడా మంజూరు చేస్తామన్నారు.చెరువుల్లో మట్టిని గట్టుమీద వేయడమే కాకుండా, చెరువు--చెరువు మధ్యలో ఉన్న ఫీడర్, డిస్ట్రిబ్యూషన్ కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. చెరువులు లేని ప్రాంతాల్లో ఫారం ఫండ్ లు తవ్వుకోవాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో కనీసం 20 వేల ఫారం ఫండ్ లు నిర్మించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ఇప్పటికే 7 వేల ఫారం ఫండ్ లు పూర్తయ్యాయని, మిగిలినవి మే నెలలో వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జూన్ 2 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలో కోటి మొక్కలు నాటే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నీటి సంరక్షణ చర్యలు, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు, బౌండరీ ట్రెంచెస్, పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణంలో పెదబల్లి గ్రామం మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ 'మన పల్లె-మన నీరు' కార్యక్రమం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.27 కోట్ల వ్యయంతో 729 పనులు మంజూరు అయ్యాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో భూగర్భ జలాల మట్టం పెంచేందుకు 'మన పల్లె--మన నీరు' పనులు విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చేందుకు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్టును రూపకల్పన చేశారని గుర్తు చేశారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని 193 చెరువులు నింపేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, వ్యవసాయం, గృహ నిర్మాణం, రైతులకు చేయూత వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటోందని చెప్పారు.

## బెలుగుప్పలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే నాయకుడు ఎన్టీఆర్**

**పార్టీ పెట్టిన 9 నెలలోనే అధికారంలో వచ్చిన ఏకైక పార్టీ టిడిపి**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం కు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమరహై, పయ్యావుల కేశవ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ, అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మనకు దూరమై 30సంవత్సరాలు అవుతున్న తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే నాయకుడు ఎన్టీఆర్ అని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలలనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టిడిపి పార్టీ అని, సూపరిపాలనకు అర్థం చెప్పిన వ్యక్తి అని, కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, సినీ వినీలాకాశంలో ధ్రువ తారని, పేదలకు కిలో రూ.రెండు బియ్యం, సామాజిక భద్రత పెన్షన్లు, పక్క ఇల్లు నిర్మాణం, రైతులకు విద్యుత్తు, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు లాంటి అనితర సాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ మనకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, నాయకులు కొట్టాల సునీల్, దుద్దేకుంట తిమ్మప్ప, నరసాపురం మురళి, హనుమంతరెడ్డి, వెంకటేష్, విరుపాపల్లి రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన్, కేంచరాముడు, ధనంజయ రెడ్డి, శశిభూషణ్, పురుషోత్తం, సురేష్, నరిగన్న, వెంకటస్వామి, ఎర్రి స్వామి, బాలాజీ, మారుతి, ఎం ధనుంజయ, శ్రీరాములు, తిప్పేస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి... దివంగత ఎన్టీఆర్





**ఉరవకొండలో ఘనంగా దివంగత ఎన్టీఆర్ 30వ వర్ధంతి**

ఉరవకొండ, మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, ఎం రామాంజనేయులు, అనంత పార్లమెంట్ పార్టీ జిల్లా కార్యదర్శి దేవికా దేవి, మాజీ ఎంపీపీ సుంకు రత్నమ్మ, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, నాయకులు ప్యారం కేశవానంద, లాయర్ శ్రీనివాసులు, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ఎర్రగుంట్ల వెంకటేశులు, ఏళ్ల తిమ్మప్ప కొనియాడారు. ఆదివారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుని వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి పాత స్టేట్ బ్యాంకు మీదుగా కవిత హోటల్ సర్కిల్ వరకు దివంగత ఎన్టీఆర్ చిత్రపటంతో భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. సినీ రంగంలోనే బి కాకుండా రాజకీయాల్లోనూ ఆయన తన ముద్ర వేసుకున్నారని కీర్తించారు. నిరుపేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలన్న సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర ధోవతి, ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఎంపీపీలు కే.జే కుళ్లాయప్ప, సి. నాగేశ్వరరావు, పాతపేట గోవిందు, మాజీ ఎంపీటీసీ సుంకన్న, నెట్టెం రాంబాబు, వార్డు సభ్యుల రామాంజనేయులు, నిరంజన్ గౌడ్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూరు రామకృష్ణ, తిమ్మారెడ్డి, శంకర సుదర్శన్, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అమిద్యాల ఆనంద్, బి గోపాల్, శంకర్ నాయక్, ఈడిగ విశ్వనాథ్, కురుబ రమేష్, వడ్డే లాల్ స్వామి, మనీ చౌదరి, చాబాల ఈశ్వరయ్య, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామసాగరంలో ప్రకృతి వ్యవసాయం

**రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో సిటీ మరియు ఐట, డిపిఎం సిటీ మరియు ఐట డిపిఎం లక్ష్మా నాయక్ ఆదేశాలు మేరకు కళ్యాణదుర్గం డివిజన్ బెలుగుప్ప మండలం రామసాగరం యూనిట్, రామసాగరం గ్రామంలో రైతు టి ఎర్రిస్వామి చీని తోటలో ఏటీఎం (ఏటీఎం) మోడల్ సౌయింగ్ చేయడం జరిగింది. ప్రధాన పంటలు 10రకాలు విత్తనాలు, 20 రకాలు 5% బయోడైవర్సిటీ విత్తనాలు కు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘన జీవామృతం వేసి విత్తనాలు పెట్టడం జరిగింది. ఏటీఎం మోడల్ వేసుకోవడం వలన నిరంతరం సంవత్సరం పొడవున ఆదాయం వస్తుంది. నేల బాగా తయారీ అవుతుంది, చీడ పురుగు నివారణ అవుతాయిని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీ ఎర్రగౌడ్, రైతులు ఎఫ్ బి వన్నూరుస్వామి, ఏం టి శివశంకర్, ఎల్ మారెన్న, ప్రకృతి వ్యవసాయం క్యాడర్స్ టి ఐ సి ఆర్ పి వన్నూరుస్వామి, వై రాము తదితరులు హాజరు కావడం జరిగింది.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్**



గుత్తి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతిని ఆదివారం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, జిల్లా ఉపాధ్యక్షులు బద్దివలి, సీనియర్ నాయకులు దిల్కాశీనా, జిలాన్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, పల్లా సాంబశివ యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు తేజాన్ని తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరంతరం కృషి చేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జింకల నారాయణ స్వామి, మండల కన్వీనర్ రంగయ్య, నాయకులు వేణు, తిమ్మప్ప, కిట్టీ యాదవ్, ఈరన్న గౌడ్, కొత్తపల్లి రామాంజీ, వన్నేదొడ్డి నరేంద్ర యాదవ్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఎంగిలిబండ బాషా, సునీత, రామకృష్ణతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మహా కాలబైరవ స్వామికి విశిష్ట పూజలు

**- ఉత్తర కాశీ క్షేత్రపాలక అఘోర స్వాములకు గోటుకూరు గ్రామ ప్రజలు ఘన స్వాగతం**



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామంలో 5 శతాబ్దాల క్రితం శివుని ప్రతిరూపంగా దక్షిణ భారతదేశంలోని ఒకటిగా ఐదు వందల సంవత్సరాల క్రితం వెలిసిన శ్రీ శ్రీ మహాకాలభైరవ స్వామి వారికి అమావాస్య ను పురస్కరించుకొని ఆదివారం గ్రామ ప్రజలు విశేష పూజలు అందుకున్నారు. సాయంకాలం 6:00 గంటలకు కాలభైరవ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలలో భాగంగా ఉత్తర కాశీ గంగతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం, జమ్మూపత్రి బిల్వార్చనతో, పెద్ద ఎత్తున అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ పూజ పుష్పాలతో అలంకరించి కుష్మాండ, ఆకాశదీప, నైవేద్యం, మహామంగళ హారతి తదితర విశేష పూజ కార్యక్రమాలను పశ్చిమ బెంగాల్ నుండి శ్రీ శ్రీ తార పీఠ్ బీరాచారి అఘోరి సాదా బాబా , కాశీ క్షేత్ర పాలకులైన స్వామీజీలను భక్తిశ్రద్ధలతో తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వారు మహా కాలభైరవ స్వామి ఆలయ సన్నిధికి చేరుకొని విశిష్ట పూజలు మహా మంగళ హారతులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు.

## గ్రామ దేవతకు బోనాల పండుగ

**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుల్తాన్‌పేట గ్రామంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దమ్మకు బోనాల పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవత అయిన పెద్దమ్మకు ప్రత్యేక పూజలు,బోనాల సమర్పణలతో గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పెద్దమ్మ శిలా విగ్రహాన్ని రంగురంగుల పూల మాలలు, పట్టుచీరలు, దీపాల అలంకరణతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు.దేవతను దర్శించు కునేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ బోనాలతో అమ్మవారికి నివేదనలు సమర్పించగా, చిన్నారులు నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా బోనాల పండుగలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లను సమన్వయంగా నిర్వహించడంతో జాతర



సజావుగా సాగింది.పెద్దమ్మ కటాక్షంతో గ్రామానికి శుభసంపదలు,మంచి పంటలు, ఆరోగ్యం కలగాలని భక్తులు ఆకాంక్షించారు.పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ బోనాల జాతర గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని గ్రామస్థులు అభిప్రాయ పడ్డారు.ఈ బోనాల పండుగ గ్రామ ఐక్యతను చాటే పండుగగా నిలుస్తోందని గ్రామంలోని ప్రజలు తెలిపారు. మకర సంక్రాంతి పర్వదిన వేళ పెద్దమ్మ బోనాల పండుగ ఒక జాతర గా సుల్తాన్‌పేట గ్రామంలో భక్తి ఉత్సవ వాతావరణంతో సందడిగా మారింది.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలిరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతికి తరలిన తెలుగు తమ్ముళ్లు




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని తమ నాయకులతో ధ్రువపత్రాలు పొందారు... ఈ కార్యక్రమంలో టి డి పి నాయకులు బీరగూడ తిప్పే స్వామి, శ్రీరాములు, సురేష్, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి మెగా రక్తదాన శిబిరం

### సోమలాపురం ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోనే మెగా రక్తదాన శిబిరం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ నేపథ్యంలో సోమలాపురం ఎంపిటిసి సభ్యుడు మొండి మల్లికార్జున రక్తదానాన్ని చేసి ఎమ్మెల్యేతో ధ్రువ పత్రం పొందారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంగడి రాజశేఖర్, శంకర్, బీమాలింగ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి చెరిగిపోని తెలుగు మహనీయుడి జ్ఞాపకాలు

### - మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ లో ఉన్నం క్యాంప్ కార్యాలయం లో కథానాయకుడిగా, ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు "30వ వర్ధంతి" సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉన్నం మారుతి చౌదరి టీడీపీ నాయకులు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ఒక పేరు కాదు ప్రభంజనం అదొక సంచలనం తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నినదించారు. ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతకల్లు-నంచర్ల భూసేకరణ అధికారిగా గుంతకల్లు ఆర్డీఓ..

### -రైల్వేబోర్డులో కదిలిన ఫైల్



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రాయలసీమలోనిగుంతకల్లు రైల్వే డివిజన్, బళ్ళారి-నంచర్ల మధ్య కొత్తగా నిర్మించనున్న గుంతకల్లు బైపాస్ రైలు మార్గానికి భూసేకరణ అధికారిగా గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి ఓ)ను నియమిస్తూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే మంత్రిత్వశాఖ బళ్ళారి-గుంతకల్లు-నంచర్ల మధ్య కొత్తగా నిర్మించనున్న 11.4 కిలోమీటర్ల బైపాస్ రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వేశాఖ ఈఏడాది బడ్జెట్ లో రూ.0.42 కోట్ల రూపాయలను కేటాయిం చింది. ఇందులోభాగంగా చెన్నై-ముంబై ప్రధాన రైలుఅబశ్రీశ్రీ మార్గానికి గుంతకల్లు రైల్వే డివిజన్ లోని బళ్ళారి-నంచర్ల మధ్య కొత్తగా నిర్మించనున్న బైపాస్ లైన్ నిర్మాణపు పనులను చేపట్టేందుకు గుంతకల్లు ఆర్‌డిఓ భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని, వివరాలను రైల్వేకు సమర్పించ వలసిందిగా రైల్వేబోర్డు తన ఆదేశాల్లో పేర్కొంది.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు

### అర్బన్ సీఐ మహానంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు సిఐ మహానంది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో కలిసి ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు సిఐ మహానంది రోడ్డు భద్రతా నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని హెచ్చరించారు. అతివేగం ప్రమాదకరమని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనదారులకు సీటు బెల్టు తప్పనిసరి అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## నందమూరి తారకరామారావుకు కక్కలపల్లి కాలనీ టిడిపి నాయకుల ఘన నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఆణిముత్యం, సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతినీ అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి రామారావు చిత్రపటానికి రూరల్ మాజీ మండల కన్వీనర్ చల్లా జయ కృష్ణ, కక్కలపల్లి కాలనీ పంచాయతీ అధ్యక్షులు నల్లాని రంగనాయకులు, పథకమూరి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, గుంటూరు సురేష్ రామకృష్ణ రాఘవరెడ్డి, భీమా, వెంకటేష్ ,బాబా, రాజేంద్ర చలపతి ,రామాంజి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ప్రజలకు రామారావు సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా , ముఖ్యమంత్రిగా అందించిన సేవలతో.. తెలుగు ప్రజలలో చిర స్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

## పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన నేత ఎన్టీఆర్.

### కూడేరు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.



**కూడేరు మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగును నింపిన మహానుభావుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన మహా నాయకుడు నందమూరి తారకరామారావు అని కూడేరు మండల టిడిపి కన్వీనర్ మురళి, కూడేరు సర్పంచ్ లలితమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కూడేరు లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా కూడేరు బస్టాండ్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో రాజకీయాలు పరిపాలన నడిపించిన ఘనత కేవలం ఎన్టీఆర్‌కి దక్కిందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు లాంటి విప్లవాత్మకమైన కార్యక్రమాలను రూపకల్పన చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు ఈసందర్భంగా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను ఆకాంక్షలను స్ఫూర్తిగా తీసుకొని ఆయనను ఆదర్శంగా చేసుకొని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేయడంతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడేరు తెదేపా మండలకన్వీనర్ మురళి , కూడేరు సర్పంచ్ లలితమ్మ, చోళ సముద్రం సర్పంచ్ రమాదేవి భర్త రాజు, బాటా వెంకటేష్, జయప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భర్త భాస్కర్ గౌడ్, బొమ్మయ్య, శ్రీధర్ నాయుడు, అంకె ఎర్రి స్వామి, అక్కలప్ప, అరవకూరు కురుగుంట ప్రసాద్, పుట్టా నరేష్, సుధాకర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, మర్రి స్వామి, అంకె బీమా, చంద్రబాబు నాయుడు, ముని, గ్యాస్ శివ, మంగళ నాగ రాజు, ఎడమల ధనంజయ, చిన్న ఈశ్వరయ్య, డీలర్లు ఇప్పేరు శివ, కూడేరు శివ నాయక్, మహిళా నాయకురాలు ఆషారాణి, పార్కు రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండలవ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశువైద్య శిబిరాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో నేటి నుంచి 31 వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. ఉష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న ఆలమూరు, 20న కట్టకిందపల్లి, 21 కామారుపల్లి, 22 చిన్నంపల్లి, 23 కక్కలపల్లి కాలనీ, కక్కలపల్లి గ్రామీణ, 24 ఏ నారాయణపురం, 26 కాట్నే కాలువ, 27 కురుగుంట, 28 కోడిమి,29 నరస నాయని కుంట, 30 అక్కంపల్లి, 31 రాచానుపల్లి గ్రామపంచాయతీలలో వైద్య శిబిరాలు జరుగుతాయని తెలిపారు. ఈ శిబిరాలలో పశువులకు చికిత్స అందించడం జరుగుతుందనీ, నట్టల నివారణ మందులు ఏవైనా.. పశువులు కట్టని వాటికి చికిత్సల అందజేయడం జరుగుతుందని తెలిపారు. 19 నుండి పశు బీమా అమల్లోకి రావడంతో.. రైతులు తమ పశువులకు భీమా చేయించుకోవడంపై పశు వైద్య శిబిరాలలో అవగాహన డా. ఉషా తెలిపారు. పశు వైద్య శిబిరాలను మండలంలోని పశువులు ఉన్న రైతులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఏటీఎం ధ్వంసం

### - నిందితుడు అరెస్ట్



**తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రిలో ఎస్బిఐ ఎటిఎం మిషన్ ను రాయితో** ధ్వంసం చేసిన నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాల మేరకు తాడిపత్రి రూరల్ పరిధిలోని కడప రోడ్డు ఎస్బిఐ ఎటిఎం ను శనివారం అర్ధరాత్రి ఓ నిందితుడు రాయితో ధ్వంసం చేసి నగదు చోరీ చేయడానికి ప్రయత్నించాడు. ఈ చోరిని ముంబై సెక్యూరిటీ ఆఫీస్ నుండి రూరల్ పోలీసులకు కాల్ ద్వారా విషయం తెలిపారు. వెంటనే అప్రమత్తమైన రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏటీఎం నుండి నిందితుడు పరారికి ప్రయత్నించగా వెంటనే పట్టుకున్నారు. నిలుతుని రూరల్ పోలీస్ స్టేషన్ తరలించి ఎస్బిఐ ఎటిఎం కాంట్రాక్టర్ అధికారుల నుండి ఫిర్యాదు తో కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

**CHANGE OF NAME**

I, SHAMINA SULTHANA GHOUSE (Old Name), W/o. Adoni Ghouse Basha, Resident of D.No: 6/633-2, Near Sunkulamma Temple, Benchi Kottala, Guntakal, Pin-515801, Ananthapuram Dist. A.P. I have changed my name from Shamina Sulthana Ghouse (Old Name) to **ALUR SHAMINA SULTANA GHOUSE** (New Name). Hence forth my name being called as **ALUR SHAMINA SULTANA GHOUSE** This is for all future purposes.

**CHANGE OF NAME**

I, ALUR GHOUSE BASHA (Old Name), Resident of D.No: 6/633-2, Near Sunkulamma Temple, Benchi Kottala, Guntakal, Pin-515801, Ananthapuram Dist. A.P. I have changed my name from Alur Ghouse Basha (Old Name) to **ADONI GHOUSE BASHA** (New Name). Hence forth my name being called as **ADONI GHOUSE BASHA** This is for all future purposes.

## ప్రారంభం కాకమునుపే

# కంకర తేలుతున్న కల్వర్టు...

**క్వాలిటీ కంట్రోలర్ సర్టిఫై చేయకముందే పనులు పూర్తి చేస్తున్న వైనం...**

**కాసుల కోసం కక్కుర్తి.. 50 టన్నుల లోడ్ లారీ వెళ్లడం సాధ్యమేనా..**

**ఇదీ.. శ్రీకంఠం సర్కిల్ జొన్న ఐరన్ మార్ట్ కు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు దుస్థితి..**

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలంటనే చిరాకు పడుతున్న ఎస్ఈ రాజశేఖర్..**



పైకి పటారం లోన లొటారంగా శ్రీకంఠం ఆటో స్టాండ్ వద్ద కల్వర్టు పనులు

**ప్రజా సొమ్ము పట్ల జవాబుదారితనం లేని ఈయన గారి వ్యవహారం గురించి రాసుకుంటూ పోతే చాంతాడంత అవుతుంది. ఎస్ఈ వ్యవహార శైలి పూర్వాపరాలను మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**





కంకర తేలి రాలిపోతున్న కల్వర్టు...



నెర్రలు చీలుతున్న కల్వర్టు సైడ్ భాగం..

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : గత వైసిపి ప్రభుత్వం లో గుంతల మయమైన రహదారులతో.. శిథిలావస్థకు చేరిన కల్వర్టులతో అనంత ప్రజలు పడ్డ ఇబ్బందులు ఇప్పటికీ గుర్తుండిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం నగరంలోని వివిధ డివిజన్లలో రహదారుల నిర్మాణం చురుగ్గా జరగడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. అయితే కొందరు కాసుల కోసం కక్కుర్తి పడుతున్న కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి నిర్మాణాలు సాగిస్తున్నారు. అందుకు ప్రభల నిదర్శనమే శ్రీ కంఠం సర్కిల్ ఆటో స్టాండ్ నుంచి జొన్న ఐరన్ మార్కు వెళ్లే రహదారి, మరియు ముఖ్యంగా అక్కడ వేసిన నూతన కల్వర్టు. వాస్తవానికి జొన్న ఐరన్ మార్ట్ కు భారీ వాహనాలు వస్తుంటాయి. దాదాపు 50 టన్నుల లోడ్ గల లారీలు రహదారి కల్వర్టుపై రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. మరి ఇంత లోడ్ తట్టుకునే విధంగా రహదారి కావచ్చు కల్వర్టు కావచ్చు గుత్తేదారు నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేయాల్సి ఉండగా.. కంకర తేలుతున్న కల్వర్టుకే సిమెంట్ ప్లాస్టింగ్ చేసేసి, క్యూరింగ్ కు పెట్టేసాడు. పనులు జరుగుతున్న సమయంలోనే క్వాలిటీ కంట్రోలర్ వాటి నాణ్యతను పరిశీలించి సర్టిఫై చేయాల్సి ఉంటుంది. అలాంటివి ఎక్కడ ఈ కలవర్ట్ విషయంలో కనిపించడం లేదు. అయినప్పటికీ కాంట్రాక్టర్ మాత్రం ప్రారంభానికి సిద్ధం చేసేస్తున్నాడు. ఇక సూపరింటెండెంట్ ఇంజనీర్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. కనీసం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లడం అంటే ఈయనకు మహా చిరాకు. ప్రజా సొమ్ము పట్ల జవాబుదారితనం లేని ఈయన గారి వ్యవహారం గురించి రాసుకుంటూ పోతే చాంతాడంత అవుతుంది. ఎస్ఈ వ్యవహార శైలి పూర్వాపరాలను మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

### నూతన ఎస్ఐ కు ఆహ్వానం పలికిన :క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్కు నూతనంగా నియమితులైన ఎస్సై ఎస్ కే వలీ భాష కు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ పూలమాలలు వేసి శాలాలతో సత్కరించి ఆహ్వానం పలికారును. ఎస్సై ఎస్ కే వలీ భాష మాట్లాడుతూ ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ కర్ణాటక మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తదితర అసంఘటిత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం మీ అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే నాయకులు నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు.

# ఆయురారోగ్యాలకు అభయం..

*(మొదటి పేజీ తరువాయి)*





కూడా ఆదివారం విశేషంగా తరలివచ్చిన భక్తులు ఆదిత్యున్ని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడే వెలసిన మహాశివుడు భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్నారు.

ఆలయ విశిష్టత : ఈ దేవస్థానం అతి ప్రాచీన సూర్య దేవాలయం. ఇది చోళ రాజుల కాలం 13వ శతాబ్దం నాటి దేవాలయం. ఈ దేవాలయం మన రాష్ట్రంలో 2 వదిగా, దక్షణ భారత దేశంలో 3 వధిగా, యా వత్తు భారతదేశంలో 8వ దేవాలయంగా, ప్రపంచంలో దక్షణాది ముఖముగా ఉన్న ఏకైక సూర్య దేవాలయంగా చరిత్రకారులు చెబుతున్నారు. మన శాస్త్ర ప్రమాణంగా దక్షణ దిక్కు అధిపతి అయిన తన కుమారుడు యమదేవుడు కావున ఈ దేవాలయంలో పూజ, యజ్ఞ, సూర్య నమస్కారాలు చేసినా, లేదా చేయించినా అపమృత్య భయం పోయి సర్వరోగములు నయం అవడం తథ్యం. ఇక ఇక్కడి దేవస్థానంలో విశేషం సూర్యనారాయణ స్వామికి తన ముఖ్య శిష్యుడు రామావధూత హనుమంతుడు సాష్టాంగ నమస్కారం చేయడం ఇక్కడి విశేషం. శ్రీ సూర్య భగవానుడు దక్షిణ దిక్పాలకుడైన తన కుమారుడు యమధర్మరాజు ను చూచుతున్నందున శ్రీ సూర్యనారాయణ ని ఆరాధన చేసినట్లయితే స్వామి కృప వల్ల ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయం లభిస్తాయి.

**ఆలయ విశేషం :** మన భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో ఉంటూ 182 దేశాలలో ఆరాధ్య దైవంగా భావించే కలియుగ దైవం భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా ఉరవకొండలో ఉంటున్న సమయంలో ఈ దేవాలయంకు ప్రతినిత్యం వచ్చి అభిషేకం, అర్చన తన స్వహస్తాలతో చేసేవారని తన జీవిత చరిత్రలో పేర్కొనడం విశేషం.

**ఆలయ ప్రత్యేకత :** ప్రతి ఏటా రథసప్తమి పర్వదినాన విశిష్ట పూజలు నిర్వహించుట ఇక్కడి ఆలయ ప్రత్యేకత, రథసప్తమి పర్వదినాన శ్రీ సూర్య దేవాలయం నందు అరుణ యాగం నిర్వహించబడును. హాజరైన సమస్త భక్తజనానికి శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన వితరణ జరుగును. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి ( రథసప్తమి ) పర్వదినాన ఈ కార్యక్రమం జరుగుట ఇక్కడి ఆనవాయితీ.



# నాలుగో సింహం ఆన్ డ్యూటీ...

**మొదటి పేజీ తరువాయి**






అంతర్రాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్న జిల్లాలో రౌడీ షీటర్లు, పాత నేరస్తులను పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించడమే కాదు పనితీరులో మార్పు రాకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. తప్పు చేసిన వారిని కటకటాలకు పంపించడమే కాదు రోడ్లమీద నడిపించి తప్పు చేస్తే ఎలా ఉంటుందో హెచ్చరికలు కూడా పంపుతున్నారు. పెండింగ్ కేసులను, హత్యలు, అత్యాచారాలు, దొంగతనం కేసులను చేదించడంలోనూ కిందిస్థాయి పోలీస్ అధికారులకు టార్గెట్ ఫిక్స్ చేయడమే కాదు వారి పనితీరును ప్రోత్సహిస్తూ రివార్డులు కూడా అందజేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటువేయడంలను సంకోచించడం లేదు. ఇటీవల సత్యసాయి శతజయంతి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రులు,పలు రాష్ట్రాల గవర్నర్లు, వీవీఐపీలు విచ్చేసినా సామాన్య ప్రజలకూ సత్యసాయి భక్తులకూ ఏ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా పోలీసులు పని చేయడంలో ఎస్పీ మార్కు కనిపించింది. అంతేకాదు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న ఫిర్యాదులను కూడా సీరియస్ గా తీసుకుని వాటికి పరిష్కారం చూపడంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

### టెక్నాలజీ వినియోగం... సత్ఫలితం

జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలు, అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తుండడం నేర నియంత్రణకు తోడ్పడుతోంది. 24 గంటలూ పర్యవేక్షణ కలిగి ఉండేలా డే, నైట్ విజన్ కెమెరాలను కూడా ఏర్పాటు చేయడం, జిల్లాలో అన్ని పోలీస్ సబ్ డివిజన్లకు జిపిఎస్ తో కూడిన ఒక్కొక్క క్రైమ్ స్పాట్ వాహనాన్ని ఎస్పీ సతీష్ కుమార్ అందజేయడంతో నేరాలను అదుపు చేయడంలో సాంకేతిక మార్పు మొదలైనట్టే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు జిల్లాలో ఏదైనా నేరం జరిగినప్పుడు వాటికి సంబంధించి ఆధారాలు సేకరించినందుకు జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం రావాల్సి ఉంటుందని క్లూస్ టీం వచ్చేసరికి చాలా వరకు ఆధారాలు కనుమరుగవుతున్నందున ఈ వాహనాలను కేటాయించారు. ఆధారాలను సేకరించేందుకు సంబంధించిన పరికరాలతో కూడిన ఈ వాహనాలు అందుబాటులో ఉండడం వల్ల ఏదైనా నేరం జరిగినప్పుడు తక్షణమే అక్కడకు వెళ్లి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించేందుకు వీలు కలుగుతోంది. 24 గంటలు సేవలు అందించేలా ఈ వాహనాలకు డ్రైవర్లను కేటాయించడంతో పాటు నిరంతరం అందుబాటులో ఉండేలా ఒక ఇన్చార్జి అధికారితో పాటు ఇద్దరు సిబ్బందిని కేటాయించి వారికి శిక్షణ కూడా ఇచ్చారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్ల పరిధిలో ఏ మారుమూల గ్రామమైన ఎటువంటి నేర సంఘటనలు జరిగిన తక్షణమే ఈ వాహనంతో పాటు సిబ్బంది అక్కడకు వెళ్లి ఆధారాలు సేకరించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తున్నారు.

### అవగాహన కార్యక్రమాలు ముమ్మరం....



శాంతి భద్రతలను పర్యవేక్షించడంలో ప్రజలు పోలీసులకు ఏ విధంగా సహకరించాలో ఎస్పీ సతీష్ కుమార్ వివరిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలలో పౌరులతో ఆయనే స్వయంగా సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు ఎలా వ్యవహరించాలో వివరిస్తున్నారు. ప్రమాదాలకు కారకులైనా, నేరాలకు పాల్పడినా శిక్షలు ఎంత కఠినంగా ఉంటాయో తెలియజేస్తున్నారు. నేరస్తులు ఉన్న ప్రాంతాలతో పాటు ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో కార్డెన్స్ సెర్చ్ నిర్వహించి సూచనలు చేస్తున్నారు. ఎక్కడా వివాదాలు జోలికి వెళ్లొద్దు.. ప్రశాంత జీవనం సాగించండి పొరపాటున పదేపదే తప్పులు చేస్తే మీ ఆస్తులను సైతం అటాచ్ మెంట్ చేస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

### మహిళల భద్రతకు పెద్దపీఠ..

మహిళలపై జరిగే అకృత్యాలను అడ్డుకునేందుకు దిశ పోలీసులు పాఠశాలలు, కళాశాలలోనూ అవగాహన కార్యక్రమాలు కల్పించి టోల్ ఫ్రీ నెంబర్ ఎలా వినియోగిం చాలో తెలియజేస్తున్నారు. ఆకతాయి చేష్టలకు పాల్పడితే మహిళలు ఏ విధంగా ప్రతిఘటించాలి, చాకచక్యంగా ఎలా తప్పించుకోవాలి, ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు పోలీసులకు ఏ విధంగా సమాచారం అందించాలో వివరిస్తున్నారు. మహిళా నేరాలకు సంబంధించి ఫిర్యాదులు అందితే ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించడంలోనూ నిందితులను వెతికి పట్టుకోవడంలోనూ పోలీసులు శ్రద్ధ చూపుతున్నారు.



## గంగమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి

# రూ. లక్ష విరాళం

**కదిరి, మేజర్ న్యూస్ :** మండలం గాండ్లపెంట మండలంలోని వేపరాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆదివారం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. లక్ష విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పురుషోత్తమ రెడ్డి, అన్నదాత రామిరెడ్డి, రవి ,కాంట్రాక్టర్ బాబా, సోమిరెడ్డి, చంద్ర, నాయుడు తదితరులు ఉన్నారు.



## వైసిపిని వీడి తెదేపాలో చేరికలు

**– పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హరే సముద్రం పంచాయతీ ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రంగస్వామి, హనుమత్ రాయప్ప, నాగరాజు, రంగప్ప నాగలింగప్ప, రామకృష్ణప్ప వీరితోపాటు 10 కుటుంబాలు వైసీపీనివీడి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణం బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం పార్టీలోకి చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల సమస్యలను పరిష్కరించడమే మా లక్ష్యం

**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం రూరల్ జనవరి 18 మేజర్ న్యూస్:** గ్రామాల సమస్యలను పరిష్కరించడమే మా లక్ష్యము అని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని తుమ్మల గ్రామ పంచాయతీలోని మల్లెన పల్లి గ్రామం మొత్తం వారు పరిశీలించారు. గ్రామంలో ఎక్కడెక్కడ సమస్యలున్నాయి వాటిపై ప్రజల ద్వారా ఆరా తీశారు. తదుపరి ప్రజలతో మమేకమై ఎక్కడెక్కడ మార్పులు చేయవచ్చు అనేది వారి వద్ద చర్చించి తెలుసుకున్నారు. తదుపరి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉద్యోగులతో సమావేశమై గ్రామ ప్రజలకు సమస్యలను పరిష్కరించడమే సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి వివిధ రాజకీయ పార్టీ నాయకులు వద్దతో కూడా కలిసి మల్లేనిపల్లి వద్ద ఉన్నటువంటి పెద్ద కాలువ సమస్యకు పరిష్కారం కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. సాధ్యమైనంతవరకు ఫిబ్రవరి 15వ తారీకు లోపల సమస్యలను పరిష్కరిస్తామని, అదే మా ప్రణాళిక అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డి సి హెచ్ ఎస్ లో..

# నకి"లీలలు"!



**- అన్నీ తెలిసి మౌనంగా ఆ శాఖ ఉన్నతాధికారులు**

**- కూటమి పెద్దలపై నిజాయితీపరుల ఆశలు**

**- దర్యాప్తు సంస్థలు నిఘా పెడితే ఇంటి దొంగలు అవుట్**

**అనంతపురం, జనవరి 18 మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ వైద్య శాఖలోని డి సి హెచ్ ఎస్ లో నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగాలు పొందారన్న తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ శాఖ పరిధిలో ఉద్యోగాలు సాధించిన వారు ఇష్టం వచ్చినట్లుగా నకిలీ ధృపత్రాలతో ప్రభుత్వ కొలువులో పాతుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఆ నకిలీలలో భాగంగానే కోవిడ్ సమయంలో కనీసం విధులు నిర్వహించని వారికి కర్నూలు నుంచి కోవిడ్ లో విధులు నిర్వహించినట్లుగా నకిలీ ధ్రువపత్రాలు తీసుకొని వచ్చి ఇక్కడ ఉద్యోగాలు సాధించారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరిలో ప్రధాన ఆసుపత్రులలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కొందరు అదే నకిలీ ధృవపత్రాలతో ఏకంగా పదోన్నతులు కూడా సాధించారని తెలిసింది. ఇందులో అత్యంత కీలకంగా వ్యవహరించిన సదరు ఆ శాఖ ఉన్నత అధికారులు కొందరు ఈ నకిలీల విషయంలో పూర్తిస్థాయిలో చక్రం తిప్పినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. వారు అనుకుంటే ఏ సర్టిఫికెట్ అయినా తెచ్చి అందించగలరని, వారికి అసాధ్యం కానిది ఈ డి సి హెచ్ ఎస్ లో ఏదీ లేదన్న ఆరోపణలు లేకపోలేదు.

**ఈ నకిలీలకు ప్రోత్సాహం అందించడం వెనుక పెద్ద మొత్తంలోనే చేతులు మారినట్లు తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఆ నకిలీలు ఎవరూ, వారికి ఆ సర్టిఫికెట్లు అందించిన ఆ ఉన్నతాధికారులు ఎవరూ, వారు దొంగలని తెలిసికూడా పదోన్నతులు కల్పించిన ఆ ప్రబుద్ధులు ఎవరు? వీరిని ప్రశ్నించినందుకు ఏ స్థాయిలో డబ్బులు అందాయన్నది మేజర్ న్యూస్ మరో కథనంలో ఆ డి సి హెచ్ ఎస్ లోని ఇంటి దొంగల సమగ్ర వివరాలను అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియజేసే ప్రయత్నం చేస్తాము.**

## చిరస్మరణీయుడు

# ఎన్టీఆర్..



- **అందరి హృదయాల్లో చెరగని ముద్ర**
- **ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడిగా ఎన్టీఆర్ ఉన్నారని..తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ అందరి హృదయాల్లో నిలిచిపోతారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తెదేపా నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ అని, మొదటి అడుగులోనే యువత, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికీ రాజకీయ ప్రవేశం ఎన్టీఆర్‌తోనే మొదలైందన్నారు. అందుకే ఎన్టీఆర్ అందరి మనుసుల్లో చిరంజీవిగా నిలిచాడన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు, మండల వ్యవస్థ, కిలోరూ. 2లకే బియ్యం పథకాలు అమలు చేయడంతో పాటు వేల్లూరుకుపోయిన పటేల్,పట్వారీ వ్యవస్థను సమూలంగా తుడిచిపెట్టారన్నారు. కొన్ని కుటుంబాలకే పరిమితమైన రాజకీయాలు, రాజ్యాధికారంను అనుభించేవారని,నేడు సామాన్యులు, వెనుకబడిన వర్గాలను రాజకీయాల్లో రాణిస్తున్నారంటే అది ఎన్టీఆర్ ఘనతేనని, బడుగు, బలహీనవర్గాల వారు ఎమ్మెల్యేలుగా ఉన్నారంటే ఎన్టీఆర్ చలువేనని తెలిపారు. అలాగే పేదలకు ఇల్లు, పింఛ్లను, డ్వాక్రా సంఘాలకు ఆధ్యుడు అని కొనియాడారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా మద్రాసుకు నీరు ఇచ్చారని, ఎన్టీఆర్ మానసపుత్రిక హంద్రీనీవా ప్రాజెక్టు అని,ఎన్టీఆర్ ప్రాజెక్టును ప్రారంభిస్తే..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసి రైతులకు సాగునీరు గ్రామాలకు తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. భారతదేశ చరిత్రలో సంచలనంగా మొదలైనరాజకీయాల్లో ఎవరైన ఉన్నారంటే అది నందమూరి తారకరామారావు అని, ఆల్‌టైమ్ రికార్డున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ పేద విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ వర్ధంతి రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతోందని, వేమన జయంతి కార్యక్రమాలు ఉండడంతో ఈసారి నిర్వహించలేకపోతున్నామని, ఈ రక్తదాన శిభిరంను యువనేత, మంత్రి నారా లోకేష్ జన్మదినం రోజున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛకార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, బంగారు క్రిష్ణమూర్తి, రాజశేఖర్‌బాబు, చంద్రశేఖర్, శేషుతో పాటు పెద్ద ఎత్తునాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# హనుమప్ప వర్గం ఏపీటీఎఫ్ 1938లో చేరిక..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా సబ్ కమిటీ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జరిగింది. సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి హృదయ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి మార్పు 13వ స్మారకోపన్యాస సభ, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కే కులశేఖర్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ విజయవంతం చేసిన అనంతపురం జిల్లా శాఖకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయ ఉద్యమ ప్రాతస్మరణీయుడు ఏపీటీఎఫ్ స్ఫూర్తి ప్రదాత మార్పు బాలకృష్ణమ్మ ఆశయ సాధన కోసం ప్రభుత్వం ఏదైనా పాలకులు ఎవరైనా ఉపాధ్యాయ సమస్యల సాధనే ఎజెండాగా పనిచేస్తున్న ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా కార్యకర్తలకు ఉద్యమాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ (257) అనంతపురం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ హనుమప్ప నేతృత్వంలో జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ తో పాటు ఉరవకొండ, విడపనకల్,వజ్రకరూర్, గుంతకల్ మున్సిపాలిటీ మండలాల హనుమప్ప అనుచరులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు సుమారు 50 ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) రాష్ట్ర అధ్యక్షులు జి హృదయరాజు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకుని ఏపీటీఎఫ్ 1938లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు తిమ్మన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ శ్రీనివాసరెడ్డి,ఆర్. శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.



## పాత్రికేయుడు పుట్టినరోజు కార్యక్రమంలో శ్రీరామ్

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : ధర్మవరం మండలంలోని సూర్య గ్రామీణ పాత్రికేయుడు రమేష్ జన్మదినం పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ కేక్ కట్ చేశారు. అనంతరం పాత్రికేయు డికి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గొర్తి మహేష్ చౌదరి, రాళ్ళపల్లి షరీఫ్, సందా రాఘవ తలారి బాబు,, విజయ్ చౌదరి, గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయసారథి, ఏలుకుంట్ల రమణ,జంగం నరసింహులు, అమర సుధాకర్ పోతుకుంట రవి , ఐటిడీపీ రాము,తదితరులు పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం

### -మండల కన్వీనర్ పంపు కొండప్ప



రాప్తాడు మేజర్ న్యూస్ : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెదేపా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలను ప్రతి ఒక్క తెదేపా కార్యకర్త కొనసాగించాలని మండల కన్వీనర్ పంపుకొండ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీరామారావు పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తక్కువ కాలంలోనే అధికారాన్ని చేపట్టిన ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు ఆయన అడుగుజాడల్లోనే ఇప్పటివరకు ప్రతి తెదేపా కార్యకర్త నడుస్తున్నారని తెలుగుదేశం పార్టీ హయాంలోని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

### నిబంధనలు. ఉల్లంఘించిన వారిపై చర్యలు: ఎస్పీ జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అనంతపురం పోలీసులు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్, ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు ఇతర వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించారా?, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు సీట్‌బెల్ట్ వినియోగిస్తున్నారా? అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, వాహనానికి సంబంధించిన అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలు మరియు రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఇటువంటి వాహన తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

### పరిటాల రవిని రాజకీయాల్లోకి

# తీసుకొచ్చింది ఎన్టీఆరే

- -ఆ మహనీయున్ని మాతోపాటు, తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరు
- -ముక్తాపురంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత
- -నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్టీఆర్ వర్ధంతి
- -ఈనెల 25న పేరూరు ప్రాజెక్టు పనులు పునః ప్రారంభిస్తామన్న సునీత





రాప్తాడు మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాను కాపాడేందుకు ఆ రోజుల్లో పరిటాల రవిని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది.. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గుర్తుచేసుకున్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల వద్ద వర్ధంతిని నిర్వహించారు. కనగానపల్లి మండలం ముక్తాపురం బీసీ కాలనీలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బట్టా రాము, భాస్కర్ నాయుడు, నాగభూషణం, రేషన్ డీలర్ నారాయణ స్వామి సహకారంతో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దురాఘతాలకు వ్యతిరేకంగా, పేద ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. సినీ ప్రపంచంలో రారాజుగా ఉన్న ఆయన.. రాజకీయాల్లో కూడా అదే వెలుగు వెలిగారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. ఆరోజు అనంతపురం జిల్లాలో దారుణమైన పరిస్థితులు ఉండేవని.. ఇక్కడ ప్రజలను కాపాడేందుకు ఒక మారుమూల గ్రామానికి చెందిన పరిటాల రవిని రాజకీయాలలోకి తీసుకొచ్చారన్నారు. ఆ రోజు మేము ఆందోళన చెందినా.. తండ్రిగా నేనున్నానని ఎన్టీఆర్ పరిటాల రవిని ప్రోత్సహించారన్నారు. మంత్రి పదవి కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మరణం రాష్ట్ర ప్రజలతో పాటు మాకు కూడా తీరని లోటు అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళు తున్నారన్నారు. ఒకప్పుడు 75 రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేల వరకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఆరోజు ఎన్టీఆర్ రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తారని.. అదే ఒరవడిని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇక్కడ కొందరు ఇళ్ల స్థలాలు కావాలని అడిగారని వాటిని కచ్చితంగా అందిస్తామని స్పష్టం చేశారు. తాను మొట్టమొదటిగా ఎన్నికల ప్రచారానికి వచ్చింది ఈ గ్రామానికేనని ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉన్నానని చెప్పారు. ఆ రోజు ఇక్కడ ఒక అందమైన కాలనీ నిర్మించామని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతానికి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలని పరిటాల రవి కలలు కన్నారని.. ఆ ఆశయం నెరవేరే రోజు దగ్గరపడిందన్నారు. 2018లో పేరూరు ప్రాజెక్టుకు భూమి పూజ చేసి భూసేకరణ చేశామన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా వ్యవహరించిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ నెల 25వ తేదీన మళ్లీ ఈ పనులను పునః ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. మొదటగా నెలలోపు 8కోట్ల రూపాయలు అందజేస్తామన్నారు. మరో నెలలో మరో 8కోట్లు వస్తాయని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులంతా కష్టపడి పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నెట్టెం వెంకటేశం ,సుధాకర్ నాయుడు , యాతం పోతులయ్య తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పట్ల

# నిబద్ధత కలిగిన నేత పవన్ కళ్యాణ్

- – చిలకం మధుసూదన్ రెడ్డి
- -పలు గ్రామాలలో విస్తృత పర్యటన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, బడుగు బలహీనవర్గాల సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత కలిగిన నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని ఆయన మార్గనిర్దేశం లో జనసేన కృషి చేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధి లోని గంగిరెడ్డిపల్లి, కొడవండ్లపల్లి, బుధనాంపల్లి, తదితర గ్రామాల్లో చిలకం మధుసూదన్ రెడ్డి పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు.ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దని ప్రజల ఆశయాల సాధనకు ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని రానున్న కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రణాళికలు చేపట్టం దని తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కొరకు, గ్రామాలలో మౌలిక వసతుల ఏర్పాటు కొరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రగతి గురించి గ్రామీణుల నుండి వివరాలు సేకరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారి అభిప్రాయాలను సేకరించారు..ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నివేదిక ద్వారా ప్రభుత్వానికి అందిస్తామని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

## ఛత్రపతి శివాజీ హిందూ సేవా సమితి కమిటీ ఏర్పాటు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఛత్రపతి శివాజీ హిందూ సేవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. గుమ్మయ గారి పల్లి మారమ్మ దేవి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశమునకు హిందూ కార్యకర్తలు హాజరు కాగా హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం గోరంట్ల పట్టణంలో ఆవిష్కరణ చేయాలని లక్ష్యంతో కమిటీ ఏర్పాటు చేయగా వారు ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాజ్య స్థాపన కొరకు చేసిన సేవలు కొనియాడారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా జివిం సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా సుకుమార్ గుప్తా, శదేవరాజ్ స్వామి కార్యదర్శి గా అన్నం మనికంట, కోశాధికారిగా శ్రీ లక్ష్మీ నారాయణ, ఎగ్జిక్యూట్ సభ్యులుగా కమిటీ పి వెంకటాచలపతి, కావేరి, శివ, కాటేపల్లి నరేష్, సోమశేఖర్, శంకర్ అలాగే సలహా సమితి సభ్యులుగా మేఘన శర్మ, శ్రీనివాస్ గుప్తా, రమేష్ గుప్తా, లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాస్, గంగాధర్ పాటు యువకులు పెద్ద ఎత్తున హాజరై విగ్రహ ఏర్పాటుకు తమ కృషి చేస్తామని వారు అన్నారు.

## నేడు యోగి వేమన విగ్రహావిష్కరణ.



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలంలో ఉన్న రెడ్డి కులస్తులు సహాయ సహకారంతో గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలుగుజాతిని తన కవిత్వంలతో మేల్కొల్పిన ప్రముఖ విశ్వ కవి యోగి వేమన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రెడ్డి సంఘం నాయకులు, కులస్తులు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా గోరంట్ల పట్టణంలో విశ్వకవి యోగి వేమన భారీ కాంస్య విగ్రహం 6.5 అరున్నర అడుగులు 600 వందల కేజీల బరువు 10 లక్షలు విలువ గల విశ్వకవి వేమన కాంస్య విగ్రహం నేడు సోమవారం ఉదయం 10:00 నుండి 12:00 గంటల మధ్య గోరంట్ల పట్టణము నందు జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలని రెడ్డి పరివారము వారు పిలుపునిచ్చారు.

# మూర్ఛ వ్యాధి పట్ల ఆందోళన అనవసరం

## – మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మూర్ఛ వ్యాధి పట్ల ఆందోళన పడనవసరం లేదని తగ జాగ్రత్తలు, క్రమం తప్పకుండా కోర్సు వాడితే చాలు అని మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో మూర్ఛ వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూర్ఛ వ్యాధి విషయంలో అనవసరంగా ఆందోళన చెందవద్దని, అలా అని నిర్లక్ష్యంగా ఉండరాదని ఆయన రోగులకు తెలిపారు.క్రమం తప్పకుండా కోర్సును వాడాలని ఎట్టి పరిస్థితులలోనూ మధ్యలో వదిలేయకూడదని అన్నారు.ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అశాస్త్రీయ పద్ధతులను ఉపయోగించరాదని ఈ సందర్భంగా ఆయన రోగులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న గౌడ్ జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు,నగర అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, తిరుపాల్,కోశాధికారి రామిరెడ్డి నాయకులు విరుపాక్షి,నాగరత్న రామకృష్ణ,ముత్యాలు,రాధాకృష్ణ,నూర్ మహమ్మద్,శివచరణ్,మన్సూర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:–** హిందూపురం పట్టణంలో హస్నాబాద్ లో గల బెరకా చర్చ్ ప్రార్థన మందిరంలో ఫాస్టర్ శ్యామ్ చంద్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఆదివారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా అదనపు న్యాయమూర్తి కంపెల్ల శైలజ ఆదేశాల మేరకు బెరాకా ప్రార్థన మందిరంలో బాలవిహాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత విద్యాధికారి (ఎంఈఓ )ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహాలు (18 ఏళ్ల లోపు పెళ్లిళ్లు) పిల్లల హక్కుల ఉల్లంఘన, వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే సామాజిక దురాచారమని దీనిని నిరోధించడానికి చట్టాలు ఉన్నాయని దీనిపై అవగాహన పెంచి, అడ్డుకుంటే చట్టపరమైన శిక్షలు ఉంటాయని, హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 181) ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని హిందూపురం మండలం విశ్రాంత విద్యాధికారి ప్రసన్న లక్ష్మి పేర్కొన్నారు.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గొంతు విప్పాలని, బాలికలను చదువుకునేలా ప్రోత్సహించాలని, ఎవరైనా బాల్య వివాహం చేస్తుంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ పీల్వీలు మార్గదర్శి మాళప్ప, చంద్రకాంత్, గణేష్ కుమార్,శామ్యూల్ , మడకశిర ఎంఈఓ నరసింహామూర్తి, పీఈటి విలియమ్స్, చాంద్ భాషా, లక్ష్మీనరసప్ప, ప్రార్థనా మందిరానికి విచ్చేసిన ప్రేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ ట్యాంకర్, ఆర్టీసీ బస్సు ఢీ

## – పలువురికి గాయాలు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులగంపల్లి సమీపంలో కదిరి – హిందూపురం ప్రధాన రోడ్డుపై ఆర్టీసీ బస్సు సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 14 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కదిరి నుంచి హిందూపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సును గోరంట్ల వైపు నుంచి వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు, పోలీసులు వివరించారు. ఇందులో ఆర్టీసీ బస్సులో 60 మంది ప్రయాణికులు వెళుతున్నట్లు సమాచారం. గంగాదేవి, నాగరాజు, ఉమాదేవి, వెంకట నారాయణ, సాయి సందీప్, లక్ష్మి, కే. శాంతమ్మ, సాహిత్య, ముసలి రెడ్డి, మహమ్మద్, మహబూబ్, పటాన్ షబానా, అయూబ్ ఖాన్, షాహిన్ ప్రయాణికులకు సంఘటన జరిగిన వెంటనే 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య చికిత్సలు నిమిత్తం తరలించారు.సంఘటన స్థలాన్ని నల్లమాడ సీఐ శ్రీనివాసులు, ఎస్సై సతీష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, రంగ యాదవులు, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగమణి నాయుడు తదితరులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## తెలుగువారి ఆత్మగౌరవం

# స్వర్గీయ ఎన్టీఆర్

- స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఘన నివాళి
-రక్తదానం చేసిన యువకులను అభినందించిన ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర స్థితిని, గతిని మార్చి తెలుగువారికి ఆత్మగౌరవం తెచ్చిన మహనీయుడు, మానవత్వానికి చిరునామాగా నిలిచిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామరావు అని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో మహానేత నందమూరి తారకరామారావు విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పక్కనే ఉన్న సీతారామాంజినేయ కళ్యాణమండపంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వర్గీయ ఎన్టీఆర్ సినీరంగం, రాజకీయ రంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వందలాదిగా యువతీ, యువకులు తరలి వచ్చి రక్తదానం చేయడం మహానేత ఎన్టీఆర్ కు నిజమైన నివాళి అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, బళ్లారి విమ్స్ వైద్యశాల సహకారంతో ఇప్పటి వరకు రాయదుర్గం నియోజకవర్గంలో 1131 యూనిట్ల రక్తం చేసినట్లు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు కాలవ భరత్, పట్టణ టీడీపీ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, రాయదుర్గం, గుమ్మగట్ట, డి.హీరేహాళ్, కణేకల్లు మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, కాదలూరు మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, మార్కెట్ కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లి రాజు, పురుషోత్తం, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు, బండి భారతి, కరెన్న, వేణు, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

- గెలుపు, ఓటమి క్రీడాకారులు సమానంగా స్వీకరించాలి
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మానసిక ఒత్తిడికి గురై ఇబ్బంది పడుతున్న యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్యానికి ఎంతో దోహదపడతా యని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో 6 రోజులుగా టీడీపీ సోషియల్ మీడియా సమన్వయ కర్త మంజూరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరమ్మ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మనిషికి గెలుపు ఓటములు అనేది సహజమన్నారు. వీటిని పూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించినప్పుడే విజయానికి నాంది అన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అన్ని రకాలు గా తగిన ప్రోత్సాహం తో పాటు ఆర్థిక సహాయాన్నిఅందిస్తున్నారని పేర్కొన్నారు. నేడు నేడు క్రికెట్ కు ఆదరణ పెరిగిందన్నారు. క్రీడాకారులు స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో ఛాంపియన్గా నిలిచిన ఓడిసి మండలం కొండకమర్ల జట్టుకు రూ. 20,116 నగదు ఛాంపియన్ ట్రోఫీని ఆ జట్టు రథసారథి ప్రసాద్ కు ,క్రీడాకారులకు మెడల్స్ ను బహుకరించారు. రన్నర్స్ గా నిలిచిన నల్లమాడ జూనియర్ క్రికెట్ టీంకు కెప్టెన్ చరణ్ కు రూ.10,116 లు నగదు ట్రోఫీ,మూడవ స్థానంలో నిలిచిన కొత్త చెరువు క్రికెట్ జట్టుకు కెప్టెన్ రాజశేఖర్ కు క్రికెట్ కప్ తోపాటు క్రీడాకారులకు మెడల్స్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా బహుకరించారు. ఈ పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు మంజూ రెడ్డి, మైనార్టీ నాయ కుడు అబ్బాస్ ఖాన్, బుట్టి నాగభూషణం కు ప్రత్యేకంగా అభినందించారు. వారికి శాలువా బహుకరించి సన్మానించారు. క్రికెట్ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కొండకమర్ల క్రీడాకారులు రాజు బెస్ట్ బౌలర్ నల్లమడ జట్టు క్రీడాకారుడు శ్రీకాంత్ కు మెడల్స్ బహుకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ అమడగూరు మండల కన్వీనర్లు శంకర్,జయ చంద్ర ,గోపాల్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ,మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, నల్లమడ టీడీపీ నాయకులు గడ్డం రమణారెడ్డి, కేశవరెడ్డి, అబ్బాస్ , డాక్టర్ బుట్టి నాగ భూషణం,పాపారాయుడు, లాయర్ వీరనారాయణ శ్రీరాములు, రమణ, బాబావలి, మణి , అరవింద్ ,మధు, సోము , టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో గంజాయి కట్టడికి కఠిన చర్యలు

**పార్శిల్ కార్యాలయాలు, బస్టాండుల్లో స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు!!**

**త్రీటౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లాలో గంజాయి మరియు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అనంతపురం పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ. జగదీష్ గారి ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతపురం త్రీటౌన్ సీఐ శ్రీ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో త్రీటౌన్ పోలీస్ సిబ్బంది, స్నిఫర్ డాగ్ బృందం పాల్గొన్నారు. అనంతపురం నగర పరిధిలోని వివిధ పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లలో పార్శిళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పార్శిళ్ల ద్వారా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు రవాణా అవుతున్నాయా అనే కోణంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గంజాయి మరియు మత్తు పదార్థాల అక్రమ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని, ప్రజల భద్రతకు కూడా తీవ్ర ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. అందుకే జిల్లాలో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను నియంత్రించేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పార్శిల్ సేవల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో అప్రమత్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అనుమానాస్పద పార్శిళ్లపై జాగ్రత్తగా ఉండాలని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి సమాచారం కలిగి ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగుతాయని జిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు.

# పుట్టపర్తి అర్బన్ సీఐ సస్పెండ్




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి అర్బన్ సీఐ శివాంజనేయులు ను జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మూడు నెలల క్రితం పుట్టపర్తి అర్బన్ సీఐగా నియమితులైన శివాంజనేయులు పై పలు అవినీతి ఆరోపణలు రావడంతో జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టారు. పుట్టపర్తి అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పట్టణ పరిధిలో పలుచోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సస్పెండ్ చేసినట్టు సమాచారం.

## విగ్రహాలు ఉండగలిగే స్థాయి

# అంబేద్కర్, ఎన్టీఆర్‌లకు మాత్రమే ఉంది

**- సమాజంలో మార్పులకు వారే నాంది పలికారు.. పరిటాల శ్రీరామ్**
**- ధర్మవరంలో పెద్ద ఎత్తున ఎన్టీఆర్ వర్ధంతి ర్యాలీ కార్యక్రమం**





శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో విగ్రహాలు ఉండగలిగే స్థాయి ఉన్న వ్యక్తులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, టీడీపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో శ్రీరామ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంత రం పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఏపీ సీడ్స్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్లు కమతం కాటమయ్య రాళ్లపల్లి షరీఫ్ తో పాటు వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గతరాత్రి ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ మార్పు చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ ఆరోజు తీసుకొచ్చిన మార్పు ప్రతి ఒక్కరి జీవితంలో కనిపిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ ఎన్టీఆర్ విగ్రహం కనపడినా అక్కడ ఒక స్ఫూర్తిగా మనకు దిశా నిర్దేశం చేస్తున్న ట్లు ఉంటుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఆయన కలలు కన్న విధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన స్థానం ఉండాలని ఎన్టీఆర్ పరితపించారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన్ని ఒక గొప్ప నాయకుడిగా చూస్తున్నారన్నారు. ఏ పార్టీలో ఉన్న వారైనా సరే ఆయన్ని గౌరవించే పరిస్థితి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది నాయకులకు ఆయన రాజకీయ అవకాశాలు కల్పించారని, వారున్న స్థానానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్టీఆర్ కారణమని గర్వంగా చెప్పుకుంటారన్నారు. తెలుగు రాష్ట్రాలు ఉన్నంతవరకు ఎన్టీఆర్ అనే పేరు చిరస్మరణీయంగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ, నాయకులు సుధాకర్, మహేష్ చౌదరి, బొట్టు కిష్ట, జింకల రాజన్న, తలారి చంద్రమోహన్ బాబు, వంట రమేష్, వీరన్న,లింగమయ్య, శ్రీనివాసరాజు, ఎలుకుంట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


## స్వర్ణ గ్రామ సచివాలయాల్లో..

# కొందరు సిబ్బంది సతాయింపు..




**కొత్త కార్డు అడగడం లేదు ఉన్న కార్డులోనే చిన్నచిన్న సవరణలు కోరుతున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై పడే భారమేమీ ఉండదు. ఆధార్ ద్వారా.. ఓటీ పీతో వెంటనే పూర్తి చేస్తే పేర్ల తొలగింపు లేదా జోడింపు వంటి సమస్య పరిష్కారమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బియ్యం కార్డుదారుల సమస్యల్లో 80% పైగా ఇవే. కానీ అధికారులు మాత్రం వివాహ ధ్రువీకరణ పత్రాలో, విడాకుల పత్రాలో కావాలంటూ సతాయిస్తున్నారు. వివాహ పత్రాలు అవసరం లేదని ఉన్నతాధికారులు చెబుతున్నా..**

**బియ్యం కార్డు మార్చాలంటే పెళ్లి కార్డు తేవాలంట ....?**
**మార్పు చేర్పులకు వివాహ ధ్రువీకరణ కావాల్సిందే**
**కొత్త రేషన్ కార్డు బాధితులకు చుక్కలు**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: దరఖాస్తు చేయడానికి వెళ్తే అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. చనిపోయిన వారి పేర్లు తప్పితే.. ఇతరులకు కార్డుల నుంచి తమ పేరు తొలగించుకునే అవకాశం లేదు. ఇలాంటి సమ స్యలు బోలెడు.. ఈ నెల 7వ తేదీ నుంచి 3,48,399 దరఖాస్తులు అందాయి. వాటిలో 75% పేర్ల జోడింపు కోరుతూ వచ్చినవే. కానీ దానికీ సమస్యలు వెంటాడుతున్నాయి. పేదల్లో చాలామందికి వివాహ ధ్రువీకరణ పత్రాలుండవు. కానీ కొత్తగా పెళ్లయినవారు బియ్యం కార్డుల్లో కుటుంబ సభ్యుడి పేరు చేర్చా లంటే.. వివాహ ధ్రువీకరణ కావాలంటున్నారు. దీంతో వారు కొత్తగా పెళ్లికార్డులు ప్రింటు చేయించుకుని,వాటిని పట్టుకుని సచివాలయాలకు పరుగులు తీస్తు న్నారు. పెళ్లయిన 60 రోజుల్లోగా అయితే సచివాల యంలో దరఖాస్తు చేసుకోవచ్చు. అంతకు మించితే సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలి. చాలామందికి పెళ్లయి ఎన్నో ఏళ్లు అవుతోంది. చలానాకు రూ.500.. కార్డు ప్రింటింగ్కు రూ.500, ఆపై ఖర్చులు రూ.3-4 వేల వరకు అవుతున్నాయి. దీనికితోడు విపరీతమైన జాప్యం అవు తోంది.గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఉండే కల్యాణ మిత్రలను వైకాపా హయాంలో తొలగించడంతో - ఇక్కట్లు మొదలయ్యాయి. వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే వివాహ నమోదు నంబరు, ఫొటో - ఇస్తేనే దరఖాస్తు అప్లోడ్ అవుతోంది. కార్డులు విభజించుకోవాలంటే.. హౌస్ హోల్డ్ నంబరు అడుగుతోంది. కొత్తగా ఇంటి నంబర్లు ఇవ్వకపోవడంతో చాలామంది నమోదు చేయలేకపోతున్నారు.

### వయసు మార్చాలన్నా కష్టమే

కొంతమందికి పిల్లల వయసు 6 ఉంటే.. కార్డుల్లో 60 అని పొరపాటుగా పడింది. ఇలాంటివారు ఫీజు రీయింబ ర్స్మెంట్ తదితర ప్రయోజనాలకూ దూరమయ్యారు. కొన్నిచోట్ల ఆడవారిని మగవారిగా, మగవారిని ఆడవారి గానూ నమోదుచేశారు. ఇప్పుడివి మార్చాలంటే కుదరదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

### పేరు తొలగించుకోవాలన్నా తిప్పలే.....?

సరిహద్దు జిల్లాల్లోని ఆడపిల్లలు కొందరు పెళ్లయ్యాక పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటారు. అక్కడ కార్డులో పేరు చేర్చాలని అడిగితే ఏపీలోని కార్డులో పేరు తొలగించు కుని రావాలని చెబుతున్నారు. ఇక్కడ అడిగితే చనిపో యినవారి పేర్లే తొలగిస్తామని అంటున్నారు. దీంతో వారికి అక్కడ కార్డులో చోటు దొరకట్లేదు. ఉమ్మడి అనం తపురం, కర్నూలు, చిత్తూరు తదితర జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది.

### అధికారుల పర్యవేక్షణ మాత్రం సూన్యం

మండల స్థాయి అధికారులు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. వీడియో కాన్ఫరెన్స్, టెలి కాన్ఫరెన్స్ , ప్రజా సాధికారిక సర్వే వీటికి సమయం కేటాయిస్తూ, అధికా రుల పర్యవేక్షణ మాత్రం సచి వాలలపై దృష్టి పెట్టలేకపో తున్నారు. మండల స్థాయి అధికారులు స్పందించి సచివాలయాల్లో పనితీరును పరిశీలిస్తే కానీ స్వర్ణ గ్రామం సమస్యలు పరిష్కారం కావు.

### హౌస్ హెూల్డ్ డేటా పాతదే.. విభజన కుదరదు

గత ప్రభుత్వ హయాంలో గ్రామ/ వార్డు సచివాల యాల్లో పనిచేసే ఉద్యోగుల కుటుంబాల కార్డులను రద్దు చేశారు. వారంతా పేదలే అయినా పింఛన్లు, ఇతర పథ కాలకూ దూరమయ్యారు. కొత్త కార్డులు ఇవ్వట్లేదు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే దీనికి కారణం. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారి కుటుంబాల్లోనే సభ్యుల విభజనకు అవకాశం ఇచ్చారు. కుటుంబ (హౌస్ హెూల్డ్ డేటా) విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని పలువురు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

### ఒంటరి మహిళలకు దక్కని ప్రభుత్వ ప్రయోజనాలు..?

50 ఏళ్లు పైబడిన వారు, పెళ్లయి పిల్లలు లేని వారే ఒంటరి మహిళల కింద దరఖాస్తు చేసేందుకు వీలుం టుంది. పిల్లలు ఉన్నా వారికి దూరంగా ఉంటు న్న వారికి దరఖాస్తు చేసే అవకాశం ఉండడం లేదు. ఇలాంటి వారు పింఛను, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందుకోలేకపో తున్నారు. భార్య, భర్త విడివిడిగా ఉంటున్నా వివాహ ధ్రువపత్రాలు కోరుతున్నారు. పత్రాల అవసరం లేకుం డానే కార్డులిస్తామని ఇటీవల పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కానీ అమలు కావడం లేదు.

### ఒక్కో దరఖాస్తుకు గంటకు పైనే

బియ్యం కార్డులకు దరఖాస్తు కోసం గ్రామ/ వార్డు సచి వాలయానికి వెళ్తే.. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వర్ పనిచేయట్లేదనే సమాధానం వస్తోంది. కొద్దిసేపు పనిచేసినా ఒక్కో దరఖాస్తు నింపడా నికి గంట నుంచి గంటన్నర పడుతోంది. ఉదయం 10 గంటల ముందు.. సాయంత్రం 5 తర్వాతే సర్వర్ పనిచే స్తోంది. అప్పుడు ఉద్యోగులు ఉండరు. దీంతో కొన్నిచోట్ల వారిని బతిమాలుకుని దరఖాస్తులు చేసుకోవాల్సి వస్తోంది. మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా.. అదీ సరిగా పనిచేయడం లేదు. 10 రోజుల నుంచి సమస్య ఉన్నా పరిష్కారం మాత్రం చూపడం లేదు.

# శారద నగర్‌లో మద్యం మత్తులో యువకుల ఘర్షణ.

## తక్షణమే రంగంలోకి ఒన్‌టౌన్ పోలీసులు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర కేంద్రంలోని శారద నగర్ ప్రాంతంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో ముగ్గురు యువకులు పరస్పరం ఘర్షణకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శారద నగర్ పరిధిలోని రుద్ర వైన్స్ ఎదుట ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు యువకులు మద్యం సేవించి ఒకరిపై ఒకరు దాడికి ప్రయత్నించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఎంతగా వారించినా యువకులు గొడవను ఆపకపోవడంతో విషయం ఒన్‌టౌన్ పోలీసుల దృష్టికి వెళ్లింది. సమాచారం అందిన వెంటనే అనంతపురం ఒన్‌టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఘర్షణకు పాల్పడిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన పోలీసులు, వారు స్థానికంగా ఒక ప్రింటింగ్ షాప్‌లో పనిచేస్తున్న వారిగా గుర్తించారు. ప్రజలకు భయాందోళన కలిగించే విధంగా ప్రవర్తించినందుకు వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సి.ఐ వెంకటేశ్వర్లు కోరారు.

# రక్తదాన శిబిరానికి తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళు




బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు జాతి గౌరవాన్ని విశ్వవేదికపై చాటిన మహానేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయదుర్గం సీతారామ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలకు బొమ్మనహాళ్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆదివారం తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. మండలంలోని బొమ్మనహాల్, ఉద్యహాల్, శ్రీధర్ గట్ట, ఎల్బీనగర్, ఉప్పరాలు, దర్గా హొన్నూర్, గోవిందవాడ, బల్ల నగుడ్డం, కురవల్లి, చంద్రగిరి, గోనె హాల్ సిద్దరాంపురం తదితర గ్రామాల నుంచి రాయదుర్గానికి తరలి వెళ్లారు. అక్కడ రక్త శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. రక్తం దానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సర్టిఫికెట్లను అందజేశారు. తరలి వెళ్లిన వారిలో బొమ్మనహాల్ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, ఎంపీపీ ముల్లంగి నాగవేణి, టిడిపి నాయకుడు ముల్లంగి నారాయణస్వామి. సింగల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి మల్లీ, పయ్యావుల అనిల్, దర్గా హొన్నూర్ మాజీ సర్పంచ్ వై , కేసప్ప, ఎస్సీ ఎస్టీ అధికార ప్రతినిధి, హెచ్, ఆనంద్, టిడిపి నాయకుడు టిడిపి నాయకుడు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# దర్గా హొన్నూరు వీధులలో కంపు కొడుతున్న దుర్వాసన



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో ఏ వీధిలో చూసిన వర్షపు మురికి నీరు నిలువ ఉండి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కనేకల్ కి వెళ్లే రహదారి, దర్గా వీధిపలు వీధులు, బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు నిల్వ ఉండడంతో ప్రతి ఒక్కరూ ఇదేమి గ్రామం ఇంత వాసన ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామ సర్పంచ్ శుభ్రం చేయిస్తున్న వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు బట్టలు పిండే నీళ్లు, స్నానం చేసే నీళ్లు వీధుల్లోకి వదులుతుండడంతో వాసన కంపు కొడుతున్నది. రాత్రిపూట వృద్ధులు వికలాంగులు బయటకు రావాలన్న ఇబ్బందులు గురవుతున్నారు. గ్రామంలోని మురికి నీరు పూర్తిగా అరికట్టాలని దర్గా హొన్నూరు నివాసిశర్మాస్ అధికారుల ను కోరారు,ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆదిమూర్తి నగర్‌లో యువకుడి అనుమానాస్పద మృతి?

## మద్యం మత్తే కారణమా?

## రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ పూర్తి స్థాయిలో విచారణ!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్ పరిధిలో ఉన్న జేకే దివ్య శ్రీ హాస్పిటల్ సమీపంలో ఆదివారం ఉదయం ఒక యువకుడ మృతి చెందిన వ్యక్తిని అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ పంచాయితీ, ఎన్ఆర్ కాలనీకి చెందిన సాకే వెంకటేష్ (35)గా పోలీసులు గుర్తించారు. మృతుడి తల్లి సాకే నారాయణమ్మ (56) టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సాకే వెంకటేష్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. కొంతకాలం క్రితం అతని వివాహ జీవితం విఫలమై భార్య నుంచి విడిపోయిన తరువాత మానసిక ఒత్తిడికి లోనై మద్యానికి బానిసగా మారినట్లు ఆమె పేర్కొన్నారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేష్ రాత్రికి ఇంటికి తిరిగి రాకపోవడంతో, ఎక్కడైనా మద్యం తాగి పడుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు. అయితే ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, ఆదిమూర్తి నగర్‌లో ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నాడని, అతని జేబులో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా సమాచారం ఇచ్చినట్లు నారాయణమ్మ తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి అది తమ కుమారుడు సాకే వెంకటేష్ అని గుర్తించారు. అధికంగా మద్యం సేవించడం వల్ల గానీ, అనారోగ్య సమస్యల కారణంగా గానీ లేదా ఇతర కారణాల వల్ల గానీ మృతి చెంది ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని పోలీసులను కోరారు. సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మృతికి గల కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు



# ఘనంగా నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన యాడికి నందు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ ఆ మహనీయుడు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం,సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బిసి సెల్ అధ్యక్షుడు తిరంపురం రంపురం నీలకంఠ, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, సీనియర్ నాయకులు గొర్తిరుద్రమ నాయుడు, మాదాల అనిల్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పరిమి శ్రీహరి, పరిమిచరణ్, మధురాజ్, బొట్టుశేఖర్, నెట్టికంటయ్య, రాజ శేఖర్, చిట్టి బాబు,దాసరి రామచంద్ర, సుభహాన్, విశ్వనాథ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, కోటవీధి సెక్ష, రహంతుల్లా, ఫైబర్ చందు, ఫిరోజ్ బాషా, హాజీ పీరా, మహమ్మద్ రఫీ, తెల్లాకుల కేశవ, నంద్యాల రంగస్వామి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జేసి అభిమానులు పాల్గొన్నారు.

# కొర్రెవ్వు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోర్రేవు గ్రామం నందు స్థానిక ఎస్సీ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దివంగత ఎన్ టి రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్ కు భారతరత్న పిచ్చి గౌరవించాలని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, నాగరాజు, సిద్ధప్ప, కరియప్ప, ఉమేష్, మంజు, శ్రీకర్ అప్ప, రమేష్, తిప్పేస్వామి, హనుమంతప్ప, ఇంద్ర, బోజ, కంచరాయ, కంచప్ప, గిజిలింగప్ప, నరసింహప్ప, మూర్తి, మైలారి తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించిన రఘు

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాత ఐపార్స్ పల్లి గ్రామంలో స్వర్గీయ తారక రామారావు 30 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. టిడిపి యువ నాయకుడు రఘు మాట్లాడుతూ సామాన్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో పార్టీ స్థాపించిన అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి, ప్రతి పెదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు అన్న నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఐపార్సపల్లి గ్రామంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐపార్సపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ ఐపార్సపల్లి గ్రామంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్ మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పురాణ పురుష, సామాన్య ప్రజానీకంలో సైతం రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన రాజకీయ దురంధరుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘన నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏంసి మల్లికార్జున, కొండాపురం జయన్న, బి పాతన్న, నీరుగంటి రామమూర్తి, బిల్లే ప్రభాకర్, ఎంసీ ముత్యాలు, ఆనంద్, మజ్జిగ సోముశేఖర్, డీలర్ శాంతమూర్తి, బిల్లే ప్రతాప్, వెంకటేష్ నాయక్, డి గోవిందనాయక్, గురుమూర్తి, రాము, పాతన్న, క్రాంతి, శివన్న, సూరి, గోపి, హరిజన మహాలింగప్ప, నారాయణ, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.





### టూరిజం ప్రాజెక్టులు కాదు నీటిపారుదల ప్రాజెక్టులు చేపట్టి

# వ్యవసాయ ఉత్పత్తులు పెంచండి..!

### కామ్రేడ్ పెద్దన్న వర్ధంతి సభలో ఝాన్సీ......!

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రజక నగర్ కమ్యూనిటీ హాలులో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు, ఎ.ఐ.ఎఫ్.టి.యు. న్యూ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన కామ్రేడ్. పెద్దన్న రెండవ వర్ధంతి సభ జరిగింది. సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్ళీ టూరిజం ప్రాజెక్టులు తమ ప్రభుత్వ ప్రాధాన్యత అంటున్నాడనీ–వ్యవసాయాన్ని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలనూ నిర్లక్ష్యం చేయడాన్ని ఖండించారు. టూరిజం పెరిగిన ప్రాంతాలలో ఎంత సాంస్కృతిక విధ్వంసం జరిగిందో వివరించారు. కరువు పీడిత అనంతపురం జిల్లాలో నీటి ప్రాజెక్టులు నిర్మిస్తే వలసలను నివారించగలుగుతామని పాలకులు దీనిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎ.ఐ.ఎఫ్.టి.యు. న్యూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జీ.కిషోర్ బాబు ప్రసంగిస్తూ కమ్యూనిస్టు ఉద్యమం దేశంలో మొదలై నూరు సంవత్సరాలు పూర్తి అయ్యాయనీ– విద్యార్థిగానే కమ్యూనిస్టు రాజకీయాల్లోకి వచ్చిన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి గారు అనంతపురం కరువు కోసం మొరార్జీదేశాయి పర్యటన సందర్భంగా సాగించిన ప్రజా ఆందోళన ఫలితంగా నీటి ప్రాజెక్టుల కోసం అప్పటికప్పుడే 25 కోట్ల నిధులను మంజూరు చేయించగలిగారని అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే దోపిడీ పాలకవర్గాల మెడలు వంచగలుగుతామనీ– కామ్రేడ్ పెద్దన్న నిర్మించిన ప్రజా ఉద్యమాలను ,ప్రజా సంఘాలను బలోపేతం చేయాలనీ పిలుపు నిచ్చారు.

సభలో తరిమెల నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు బి సూర్య సాగర్, స్త్రీవిముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ సి.విజయ,తెలుగు గంగ ఉద్యోగ సంఘ నాయకులు సురేష్, ఎపిటిఎఫ్ నాయకులు అశోక్ తదితరులు ప్రసంగించారు. గుమ్మగట్ట, రాయదుర్గం, కనేకల్, పామిడి, ఆత్మకూరు తదితర మండలాలతో పాటు నగరంలోని వివిధ కాలనీల ప్రజలు, ఆటో కార్మికులు, తెలుగు గంగ ఉద్యోగులు, హమాలీలు సభకు ముందు పెద్దన్న గారి స్తూపం వరకు ప్రదర్శన జరిపి నివాళులు అర్పించారు. సభకు రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

## నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు

### ఆకుల విజయ కుమార్ (బాబు)



నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆకుల విజయకుమార్ (బాబు) ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో ఆకుల విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ వ్యవస్థాపకులు, నటుడు సౌర్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్యడు ఎన్టీఆర్ ఆశయ సామాన్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి, ప్రతి పెదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో తెదేపా నాయకులు ప్రతాప్ (సన్నా) మృతి

### సంతాపం తెలిపిన తెదేపా నాయకులు, కార్యకర్తలు



ఉరవకొండ, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన తెదేపా నాయకులు ప్రతాప్ ( సన్నా) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు, అనంత పార్లమెంట్ పార్టీ జిల్లా కార్యదర్శి దేవకిదేవి, పార్టీ మండల కార్యదర్శి జింగడి గోవిందు, మోపిడి కేశన్న, మృతుని స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ప్రతాప్ మరణం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. కవిత హెూటల్ సర్కిల్ వద్ద మృతుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కండక్టర్ తిమ్మప్ప, ప్యారం కేశవానంద, ఎం రామాంజనేయులు, సుంకు రత్నమ్మ, వార్డు సభ్యులు రామాంజనేయులు, వరప్రసాద్, రామకృష్ణ, సుధాకర్, పెద్దకోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





### ఎన్టీఆర్ ఆశయాలను

# ప్రతి ఒక్కరు నెరవేర్చాలి

**తెలుగు ప్రజల ఆరాధ్య దేవుడు ఎన్టీఆర్ వర్ధంతి జరుపుకోవడం నా జన్మ ధన్యం**

**ప్రజా వేదికలో కన్నుల పండుగగా ఎన్టీఆర్ వర్ధంతి**

**ఎమ్మెల్యే స్వగృహంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే, తనయుడు యశ్వంత్**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నట సార్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్య దేవుడు ఎన్టీఆర్ వర్ధంతి జరుపుకోవాలని నా జన్మ ధన్యమైందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసం బృందావనంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులు ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎమ్మెల్యే తనయుడు యశ్వంత్, వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్ అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు సామాన్య ప్రజలకు రాజకీయ అక్షర జ్ఞానం, సమాజ సేవ, చేసిన మహాగనుడని, పార్టీ స్థాపించిన అనాదికాలంలో ప్రభుత్వాన్ని స్థాపించి, రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం పెట్టాలని సంకల్పంతో రెండు రూపాయలకు కిలో బియ్యం అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యావత్ ప్రపంచంలో తెలుగు ప్రజలను తన నటనతో ఆకర్షనీయ చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఢిల్లీ రాజకీయాలను సైతం తెలుగు వాడి పేరు వినిపించేలా ప్రభుత్వాన్ని పరిపాలించారని, ఎన్టీఆర్ 30వ వర్ధంతి జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ ఆశయ సాధనాలను ప్రతి ఒక్క వ్యక్తి కృషి చేయాలని ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భవన్ లోని టిడిపి నాయకులు నివాళులర్పించి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రజా వేదికలో ఎన్టీఆర్ వర్ధంతి కన్నుల పండుగగా టిడిపి నాయకులు జరుపుకొని ప్రజావేదికలో తెలుగుదేశం జెండాను మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్మన్ గౌతమి, చౌలం మల్లికార్జున పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎగరవేశారు.





## ఎన్టీఆర్ వర్ధంతి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోనే ఆదివారం మెగా రక్తదాన శిబిరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విషయం విధితమే.. ఈ నేపథ్యంలో హీరేహాళ్ పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తో కలసి ప్రశంసా పత్రం అందించారు... ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయ సిద్దప్ప, బోయ నాగ, మీసేవ మరెన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ఎన్టీఆర్ చిరస్మరణీయులు

### బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించి, బడుగు బలహీనవర్గాల బాగు కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య, ఎన్టీఆర్ అభిమాని దగ్గుపాటి శ్రీరామ్ అన్నారు. ఆదివారం దివంగత ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను దగ్గుపాటి సౌభాగ్య ఎన్టీఆర్ అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన జాతీయ రహదారి వద్ద ఉన్న మహనీయుని వర్ధంతిని పురస్కరించుకొని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు సామాన్య ప్రజల జీవితాలను మార్చి వేశాయని గుర్తు చేశారు. నిరుపేదలకు కూడు, గుడ్డ, నీడ అందించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, రైతు బజార్, జనతా వస్త్రాలు, గృహ నిర్మాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు చేశారని, ప్రజా పాలన అంటే ఏమిటో అందరికీ తెలియజేశారని కొనియాడారు. సినీ ప్రపంచంలో లవకుశ, శ్రీకృష్ణ వంటి చిత్రాలలో దేవత పాత్రలతో నటించి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేశారన్నారు. ఇటు రాజకీయ రంగంలో, ఆటో సినిమా రంగంలో ఆయన పేరు అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పాలకులు పాలన సాగించాలని ఈ సందర్భంగా దగ్గుపాటి సౌభాగ్య పిలుపునిచ్చారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం నిరంకుశ వైఖరిని భరించలేక...

### సంఘాన్ని వీడి వెలుతున్నాం - ఏపీటీఎఫ్ (257) పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప

### ఏపీటీఎఫ్ 1938లో చేరేందుకు భారీగా తరలిన ఏపీటీఎఫ్ ( 257 ) ప్రతినిధులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం నిరంకుశ, అడ్డగోలు నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఏపీటీఎఫ్ ( 257 ) సంఘాన్ని వీడి ఏపీటీఎఫ్ (1938)లో చేరేందుకు దాదాపు వందమంది ప్రతినిధులు మూకుమ్మడి నిర్ణయం తీసుకున్నట్లు ఏపీటీఎఫ్ (257) పూర్వపు జిల్లా కార్యదర్శి బి హనుమప్ప తెలిపారు. ఆదివారం ఉరవకొండ మండల కేంద్రం నుంచి ఏపీటీఎఫ్ (257) ప్రతినిధులు ఏపీటీఎఫ్ (1938)లో చేరేందుకు భారీ వాహనాలతో జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ ( 257 ) పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల కాలంగా సామాన్య కార్యకర్తగా, సబ్ కమిటీ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్ గా అనేక స్థాయిల్లో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి, ఏపీటీఎఫ్ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. పదవులు రానందున ఏపీటీఎఫ్ (257)ను వీడుతున్నారన్న కొంతమంది చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పదవుల కోసం ఏపీటీఎఫ్ (1938)లో చేరడం లేదని, పనిచేసే క్రమంలో పదవులు వస్తూ, పోతూ ఉంటాయని, కొత్త తరం ఎదిగే క్రమంలో పాతతరం పదవులు వదులుకోవడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం సంఘాల మనుగడకు అవసరమని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మాత్రమే మారిందని, ఉపాధ్యాయుల సమస్యలు మారలేదని, ఉపాధ్యాయుల జీతం మారలేదు, జీవితం మారలేదని చెప్పారు. ప్రభుత్వం ఏదైనా, పాలకులు ఎవరైనా ఉపాధ్యాయ సమస్యల సాధన సంఘానికి అజెండాగా ఉండాలన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అయితే గత రెండేళ్ల కాలంగా ఏపీటీఎఫ్ ( 257) రాష్ట్ర సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధనను గాలికి వదిలేసి పాలకవర్గం మెప్పుకోసం ముందుకు వెళుతోంది అనేది నాతోపాటు రాష్ట్రంలో చాలామంది ఏపీటీఎఫ్ ( 257 ) నాయకుల అభిప్రాయంగా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ మద్దతుతో రఘువర్మ పోటీ చేయడం ఒక ఉదాహరణగా తెలిపారు. ఉపాధ్యాయ అజెండా వీడిన రాష్ట్ర సంఘం నిర్ణయాల ఫలితమే రఘువర్మ ఓటమికి కారణమని, దీనిని ప్రశ్నిస్తే సంఘ భావజాలం మారుతుందని, పాలకపక్షం కనుసన్నల్లో సంఘం పనిచేస్తుందని వివరిస్తే నిరంకుశంగా అలాంటి వారిని సంఘము నుండి సస్పెండ్ చేయడం, రాజకీయ కుట్రలతో ఓడించడం సహించలేక, ఆత్మగౌరవం కోసం, ప్రజాస్వామ్య విలువలతో నడుస్తున్న ఏపీటీఎఫ్ ( 1938 ) లో ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూర్ మండలాల నుంచి దాదాపు 100 మంది ఏపీటీఎఫ్ ( 257 ) నుంచి ఏపీటీఎఫ్ 1938 లో చేరుతున్నట్లు బి హనుమప్ప వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్య వాద నాయకులు, కార్యకర్తలు ఏపీటీఎఫ్ ( 257 ) రాష్ట్ర నాయకత్వ నియంతృత్వ పోకడలు నచ్చక సంఘాన్ని వీడడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## హిందూపురంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





### రక్త దాన శిబిరానికి భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు...

హిందూపురం మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి రామారావు 30 వ వర్ధంతి వేడుకలను హిందూపురం పట్టణం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మొదట ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలయ్య కార్యాలయం వద్ద నాయకులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు .ఈ శిబిరంలో 345 మంది నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారికి దిగ్గజ నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత, రాజకీయ నాయకుడు ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ ఏనని తెలిపారు, రచయిత, ఆయన 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా నాలుగుసార్లు ప్రజలకు సేవ చేశారని తెలిపారు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించి సేవలు చేశారన్నారు , విద్యార్థులకు నవోదయ, ఏపీఆర్ జేసీ , ఎం జె పి ఏ పి వంటి పాఠశాలలు ప్రారంభించి విద్యార్థులకు మెరుగైన విద్యనందించారన్నారు. తెలుగు చలనచిత్ర, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేశారు. నటుడిగా, నాయకుడిగా తెలుగువారి జీవితాల్లో భాగమై, ఆయన వారసత్వం నేటికీ తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాయకం. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు, ఆయన తెలుగువారికి ఒక గొప్ప ఆస్తి, ఆయన జీవితం, కళ, రాజకీయ ప్రస్థానం తెలుగు వారి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన అధ్యాయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు, మున్సిపల్ ఛైర్ పర్సన్, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కన్వీనర్లు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, సింగిల్ విండో ప్రెసిడెంటులు, ఎఫ్ బి షాప్ డీలర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.



కుందుర్పి(మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కుందుర్పిలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమికపాఠశాల ఎదురుగా కట్టపైన తెలుగుదేశంపార్టీ మండలసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి,,నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ముద్దుబిడ్డ,తెలుగు రాష్ట్రల ప్రియతమ నాయకుడుగా పిలవబడే ఎన్ టి రామారావు ఆంధ్రరాష్ట్ర ప్రజలకోసం అందించిన అనేక సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో పలువురు రోగులకు బ్రేడు,పాలు అందించారు ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ధనంజయ,సీనియర్ నాయకులు,పెద్దనరసింహప్ప,మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ రవి ,కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వైబి ఓబయ్య, ఎస్సీ సెల్ నాయకులు వెట్టి హనుమంతరాయుడు,నేకమంది ప్రజాప్రతినిధులు మాజీప్రజా ప్రతినిధులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 20న ప్రజా వేదిక కార్యక్రమం



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ మండలంలో ఉపాధి హామీపై ప్రజావేదిక కార్యక్రమం ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. నవంబర్ 29 నుంచి జనవరి 7వ తేదీ వరకు సామాజిక బృందం వివిధ గ్రామ పంచాయతీల్లో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 20వ తేది ప్రజా వేదిక ఉంటుందన్నారు.

## నిధులు లేక ఆగిపోయిన అంగన్వాడి భవనం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : కనేకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బొమ్మనహాళ్లి మండలం సిద్దరాంపురం గ్రామంలో నిధులు లేక అంగనవాడి భవనం అర్ధాంతరంగా ఆగిపోయింది. సిద్దరాంపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఒకటికి భవనం నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మంజూరైన నిధులతో భవనం టాప్ లెవెల్ వరకు ముగిశారు. దీంతో పూర్తి చేయడానికి నిధులు లేకపోవడంతో ఐదేళ్ల క్రితమే ఆగిపోయింది. అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలో చాలీచాలని గదులలో కేంద్రం నడుస్తున్నది ఇప్పటికైనా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు. అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ చర్యలు తీసుకుని ఈ కేంద్రం పూర్తికావడానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## దర్గా హొన్నూరు గ్రామంలో భక్తుల సందడి

బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్గాలో అమావాస్య సందర్భంగా ఆదివారం భక్తుల సందడి ఏర్పడింది. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి మొక్కుబడులను తీర్చుకున్నారు. ప్రతి నెల అమావాస్య రోజు భక్తులు దర్గాకు వచ్చి సమాధి వద్ద పూలమాలవేసి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. రాత్రికి అక్కడే నిద్రపోయి వారి కోరికలు తీర్చుకుంటున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్ర ప్రధాన కూడలిలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ముఖ్యంగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. అదేవిధంగా పౌరాణిక నాటకాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయే విధంగా సినిమాలు తీసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కొండయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, తెదేపా నాయకులు అక్రమ్ భాష,దోనకొండ ఆనంద్, లక్ష్మీ నర్సారెడ్డి,సర్పంచ్ చంద్రశేఖర్ , సికిందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కులస్తులు ఐక్యతతో ముందుకు సాగాలి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి కులస్తులు ఐక్యతతో కలసి మెలసి ముందుకు సాగాలని కర్ణాటక రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి రామలింగారెడ్డి అన్నారు. ఆయన కర్ణాటక రెడ్డి జె?యేసి నాయకులతో కలసి పట్టణంలో ఏర్పాటు చేస్తున్న యోగి వేమన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాలను పరిశీలించి రెడ్డి నాయాకులకు సంఘీ భావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతున నేడు కర్ణాటకలో రెడ్డి జె?యేసి ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు ఐయిన సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమలు ఏర్పాటు చేస్తునందున విగ్రహా ఆవిష్కరణ కు రాలేక పోతునందున ముందు వచ్చి విగ్రహం సందర్శించుకోవడం జరిగిందన్నారు. రెడ్డి కులస్తులు మిలో మీరు విభేదాలు లేకుండా ముందుసాగి కుల అభిరుద్ది పాటు పడాలని అయన పిలుపునిచ్చారు. వేమన విగ్రహాల ఏర్పాటు రెడ్ల ఐక్యతకు పునాది పాడుతా ఉందని దానిని మరింత ప్రతిష్ట పరిచి ఒక్కరకీ ఒక్కరు సంహకరించుకోవాలన్నారు. తమ వంతు సహకరంగా బెంగళూరలో ఉన్నత విద్యను అభ్యశించడానికి వచ్చే వారికీ సహకారాలు అందిస్తామని వేమన కాలేజ్ లో ఆంధ్ర ప్రాంతం వారు చదు వు తున్నారని అయన తెలిపారు. వేమన విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందాయకం అన్నారు. ఈ సందర్భంగా వారి గోరంట్ల రెడ్డి సంఘం వారు భజ బజంత్రి లతో స్వాగతం పలుకి పూల మాలలతో శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ వెంకటశివారెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, రైల్వే బోర్డ్ నెంబర్ గిరీష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మరియు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని నంబులపూలకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నందు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. నందమూరితారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఎన్టీఆర్ తెలుగు జాతికి చేసిన కృషిని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ కొనసాగుతున్నాయని.. తెలుగు ప్రజల చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అంటూ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మల్లెం శ్రీరాములు నాయుడు,క్లస్టర్ ఇంఛార్జి దండే రవి, తెలుగు యువత అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రామాంజులు, సీనియర్ నాయకులు అంజినప్ప నాయుడు, హనుమంత్ రెడ్డి, పోమే నాయక్, ప్రతాప్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ఐటిడిపి దామోదర నాయుడు, నరసింహరెడ్డి,శంకర్, నాగేష్,బసిరెడ్డి, అక్కులప్ప ,నాయుడు నాయక్, వెంకటయ్య, వెంకటరమణ, రాజు,శంకర్, యూనిట్ బూత్ ఇన్చార్జిలు, అధ్యక్షుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువను ప్రపంచానికి చాటిన జననేత స్వర్గీయ నందమూరి తారక రామారావు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నాటి కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామీక విధానాలకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలల వ్యవధి లో ప్రభుత్వాన్ని స్థాపించి, కుట్ర ద్వారా ప్రభుత్వాన్ని కూలదోయగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ద్వారా ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య విలువలు ప్రపంచానికి చాటిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పలురు వక్తలు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జాతీయ రహదారి సమీపానగల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం శ్రేణులు ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజు గా వెలుగొందుతున్న ఎన్టీ రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే విధానంతో ప్రజా సేవ కొరకు తెలుగుదేశం పార్టీ పేరిట ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసి రాజకీయ రంగ ప్రవేశం చేశారని, వందేళ్ల రాజకీయ చరిత్ర కలిగిన జాతీయ కాంగ్రెస్ పార్టీని ఓడించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీనవర్గాలు, మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం పలు విప్లవాత్మక పథకాలు అమలు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యతకు రిజర్వేషన్ సౌకర్యం, ప్రజలను వేధిస్తున్న పటేల్ పట్వారి విధానం రద్దు, మండలాల వ్యవస్థ ఏర్పాటు, నిరుపేద ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకే కేజీ బియ్యం వంటి పథకాల ద్వారా ప్రజలలో గుర్తింపు పొందుతున్న తెలుగుదేశం పార్టీని, స్వర్గీయ ఎన్టీ రామారావు



ను దెబ్బతీయడానికి నాటి కాంగ్రెస్ పెద్దలు కుట్ర ద్వారా ప్రభుత్వాన్ని కూలదోయగా, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గల కాంగ్రెస్ నేతల రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి ప్రజల సహాయ సహకారాలతో పోరాటాలు సలిపి విజేతగా నిలిచార న్నారు. దేశ రాజకీయాల్లో ప్రజా స్వామ్య విలువను చాటిన నేత ఎన్టీఆర్ అన్నారు. రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలను తొలగించ డానికి, తెలుగువారి ఆత్మ అభిమానం, పౌరుషం పేరిట ప్రజలలో చైతన్యం తెచ్చిన మహానేత ఆయన అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు నేటికీ తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రమేష్ బాబు, అశ్వత్థ రెడ్డి, కోట్ల బాబి, తుమ్మల సూరి, చినగాని నరసింహ యాదవ్, బండి మల్లికార్జున, శివయ్య, వినోద్, కృష్ణయ్య, సిరగారిపల్లి రవీంద్ర, రాజా, మహబూబ్ పీరా, బిజెపి నాయకులు సోమల ప్రకాష్. పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో మోసంపై నిలదీసిన టిడిపి నాయకుడు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెట్రోల్ బంకులో కష్టమర్లకు పెట్రోల్ తక్కువ వేస్తున్నారు అంటూ పెట్రోల్ బ్యాంకుల్లో జరుగుతున్న అన్యాయంపై స్థానిక మైనార్టీ టిడిపి నాయకుడు మల్లాపల్లి మహమ్మద్ నీలాదీశారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు నిర్లక్ష్యం సమాధానంపై పలువురు వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబదించిన వివరాల్లోకి వెళ్ళితే గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ సహస్ర పెట్రోల్ బంకులో మైనార్టీ టిడిపి నేత మహమ్మద్ ఆదివారం నాడు తన ద్విచక్ర వాహనానికి రూ.500లు పెట్రోల్ కొట్టించారు అయితే పెట్రోల్ బంకులో 500 రూపాయలు పెట్రోల్ కొట్టించి రెండు కిలోమీటర్లు కూడా ప్రయాణం చేయకనే తన ద్విచక్ర వాహనం బండిలో పెట్రోల్ అయిపోయినట్లు రిడింగ్ చూపించడంతో పెట్రోల్ బంకులో మోసం జరిగినట్లు గుర్తించి నేరుగా పెట్రోల్ బంకు వద్దకు టిడిపి నేత మహమ్మద్ చేరుకొని పెట్రోల్ తక్కువ వేశారు అంటూ అక్కడ ఉన్న నిర్వాహకులను నీలాదీశారు. ఇంత మోసం చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడే పెట్రోల్ కోసం ఉన్న పలువురు ద్విచక్ర వాహనదారులు సైతం మాకు కూడా ఇదే పెట్రోల్ బంకులో తక్కువ పెట్రోల్ వేశారు అంటూ బంకు యాజమాన్యన్ని సిబ్బందిని నీలాదీశారు. దీంతో పెట్రోల్ బంకు నిర్వాహకులు కల్పించుకొని మా పెట్రోల్ బంకులో తక్కువ పెట్రోల్ వేస్తుంటే మీరు మా పెట్రోల్ బంకుకు రావద్దండి అంటూ కస్టమర్లను రెచ్చగొట్టారు. దీంతో పెట్రోల్ బంకు నిర్వాహకులపై అక్కడే ఉన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పెట్రోల్ బంకు వద్ద గదరగోళం నెలకొంది. దీంతో మరోసారి మరో ద్విచక్ర వాహనానికి పెట్రోల్ వేసి చూపించారు. ఈ సారి కరెక్ట్ గా వేశారు అంటూ నిర్వాహకులు పేర్కొన్నారు. అయితే పెట్రోల్ బంకు ఆఫీస్ రూంలో ఉన్న సిస్టమ్ ద్వారా సరిచేసుకొని పెట్రోల్ కరెక్ట్ గా వేస్తున్నట్లు కలరింగ్ ఇచ్చారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి మొదట బండికి పెట్రోల్ వేసినప్పుడు ఎందుకు తక్కువ పెట్రోల్ వచ్చిదాంటూ అక్కడే ఉన్న వినియోగ దారులు ప్రశ్నించారు. పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసాలను సంబదించిన అధికారులు అరికట్టాలని పలువురు డిమాండ్ చేశారు.

## తెలుగుజాతి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ రాజకీయాల్లో గట్టిగా ప్రతిష్ఠించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త చైతన్యాన్ని నింపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పక్కాగృహాలు వంటి అనేక సంక్షేమ పథకాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపింది ఎన్టీఆర్ అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని సాధించి రాజకీయ చరిత్రలో అరుదైన రికార్డు సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో మకుటంలేని మహారాజుగా నిలిచిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతతో నేడు నారా చంద్రబాబునాయుడు పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ ఎన్నోఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కోట సరోజమ్మ, శోభారాణి, పీజీ మల్లికార్జున,దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీఎంపీటీసీ మంజునాథ, రమణయ్య, బండి చిన్నకృష్ణ, ఉత్తన్ననాయక్, ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు శివశంకర్, రెడ్డిఖాన్, దస్తగిరి, శంకర్ నాయుడు, నారాయణస్వామి, రవి, నరసింహులు, జయకుమార్ గౌడ్, చంద్రప్ప, రమణ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆరాధ్య దైవం ఘనంగా ఎన్టీఆర్

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నందమూరి తారక రామారావు వర్ధంతినీ వేడుకలను ఆదివారం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.మండలంలో టిడిపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అర్బన్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ కాలే నాయక్ ఇతర నాయకులు మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలియజేశారు.కార్యక్రమంలో నాయకులు నిలువురాతిపల్లి రామాంజనేయులు,రాజారెడ్డి,ప్రభాకర్ రెడ్డి ,భయ్యారెడ్డి ,ప్రసాదు, రెడ్డప్ప, సర్వేర్సురేందర్ ,నాగేందర్ రెడ్డి ,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుపాలు, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, దొనకొండ, రమణప్ప, లక్ష్మన్న, రామచంద్ర, కిష్టప్ప, మూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్ర, మోడల్ స్కూల్ చైర్మన్ నాగరాజు ,మధురెడ్డి తదితరులు ఉన్నారు.



## నాచేపల్లి గ్రామానికి రహదారిని ఏర్పాటు చేయండి



గుడిబండ మేజర్ న్యూస్ :- గుడిబండ మండలం నాచేపల్లి గ్రామం లో దాదాపు గత ఇరవైయి సంవత్సరాల నుండి రహదారి గుంతలు గుతలుగా ఉండగా డ్రైనేజీ లేక నీళ్లు రోడ్డు పై పరడం వలన రహదారి పూర్తిగా గుంతలు గుంతలుగా ఏర్పడి బురదలతో ప్రయాణికులు మరియు కాలినడకన బాటసారు ప్రతి రోజులు చాలా ఇబ్బంది ఎదురుకొంటున్నారు,గ్రామ ప్రజలు విజ్ఞప్తి మేరకు పుట్టమ్మ రంగమ్మ రత్నమ్మ కంచమ్మ దేవరాజు ఓంకార్ చంద్రప్ప రోడ్డును మరమ్మతు చేయాలనీ ప్రభుత్వం నీకి నాచేపల్లి గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు.

## అనంతపురంఅర్బన్ ఎమ్మెల్యే పై దుస్ప్రచారం ఆపండి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..



**కూడేరు మేజర్ న్యూస్:-** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై కొంతమంది పనికట్టుకుని ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక రోజు ఏదో ఒక వంకతో ఆయనను విమర్శిస్తూ ప్రజలలో అబాసపాలు చేయాలనే దురుద్దేశంతో ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని. వీటన్నిటిని కూడ అర్బన్ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తక్షణమే ఇటువంటి విమర్శనాత్మకమైనటువంటి వ్యాఖ్యలుచేయడంమానుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ వారు ఇరువురు, అర్బన్ ప్రజలకు మంచి సేవలు అందించే నాయకుడని గుర్తించి దగ్గుబాటి ప్రసాద్,కు జరిగిన ఎన్నికలలో శాసనసభ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని.అందులో భాగంగానే ప్రజల మన్ననలు పొంది అత్యధిక మెజారిటీతో గెలుపొందడం జరిగిందని.అది ఓర్వలేని కొందరు ఆయన ఎమ్మెల్యేగ గెలుపొందినప్పటి నుండి, పలు రకాల సాకులు చూపుతూ ఆయనను ఏదో రకముగా విమర్శిస్తూనే ఉన్నారని. ఇది కూటమి ప్రభుత్వానికి గాని తెదేపా పార్టీకి గానీ మనుగుడకు మంచిది కాదని ఆయన మనసులోని మాట తెలియజేశారు.

## విందు భోజనం లో పాల్గొన్న ఎంపీటీసీ మహబూబ్ బీ



అనంతపురం, మేజర్ న్యూస్, జనవరి 18: ఈరోజు భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా లక్ష్మి రామాంజనేయులు నివాసంలో విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి తదితరులు పాల్గొన్నారు.

## కనకదాస విద్యా ఉపాధ్యాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో కనకదాస విద్యా ఉపాధ్యాయ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిమ్స్ వైద్యుల బృందం అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిమ్స్ వైద్యురాలు ప్రముఖ గైనకాలజిస్ట్ సునీత ఆధ్వర్యంలో వైద్య బృందం గ్రామంలోని మహిళలకు ప్రజలకు గర్భకోశ క్యాన్సర్, స్క్రీనింగ్ టెస్ట్ లు, బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధులు గుర్తించిన వారికి ఇతర రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కనకదాస విద్యా ఉపాధ్యాయ సంఘం నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని మునుముందుకు ఉపాధ్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని వారు తెలిపారు అనంతరం సిమ్స్ వైద్యులకు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో కనకదాస ఉపాధ్యాయ సేవా సంఘం సభ్యులు ,ఎర్రి స్వామి సంజీవ రాయుడు , వీర నారప్ప , ఈశ్వరయ్య, అలివిగొండ ఈశ్వరయ్య , నాగభూషణం ఆదినారాయణ ,సర్పంచ్ ఉమాదేవి తదితర గ్రామ పెద్దలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి సినీ రంగంలో రారాజు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్ధింతి పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీయర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిస్తూ ఎన్టీయర్ అమరహే అని నినాదాలు చేసారు. అలాగే స్థానిక ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రేడ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ పులేరు సోము శేఖర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, జిల్లా కార్యదర్శి మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 8నెలల్లోనే అధికారం చేపట్టిన రాష్ట్ర అభివృద్ధి పేద ప్రజల సంక్షేమ కోసం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వారు తెలిపారు. ముఖ్యంగా కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని అందుకే ఆనాడు అన్న ఎన్టీఆర్ పేదలకు ఉపయోగపడే అనేక పథకాలను ప్రవేశపెట్టారని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం నవరసాలకు అలంకారమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు అంటే తెలుగు జాతికి మార్గదర్శమని వారు తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించి 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని టిడిపి నాయకులు గుర్తు చేశారు. అలాగే ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాటా తదితర సంస్కనాలు తీసుకోచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి విద్యాధరణి, గౌనివారిపల్లి పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు రవి, మోహన్, బెల్లల చెరువు చంద్ర, మార్కెట్ యార్డ్ ఉపాధక్షులు తిరుపాల్, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గిరిధర్ గౌడ్, షామీర్, వృషభ చంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

### అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జాతీయస్థాయిలో ఏడు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు అఖిలభారత జాయింట్ యాక్షన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దీని ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అనంతపురం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు రమణారెడ్డి( ఎస్ టి యు), కోటేశ్వరప్ప( యుటిఎఫ్) వెంకటరత్నం( ఆప్టా) రామాంజనేయులు( ఎస్ టి యు) గోవిందరాజులు( యుటిఎఫ్), గోపాల్ రెడ్డి( ఆఫ్టా ) తదితరులు మాట్లాడుతూ.. 2010 కంటే ముందు నియామకం పొందిన దేశంలో 30 లక్షల మంది ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ వేయాలి లేదా పార్లమెంట్ లో చట్టం వేయాలని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ అమలు చేయాలని, కొన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన జిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్లను ఉద్యోగ ఉపాధ్యాయులను ఇప్పటికే తిరస్కరించారనీ, పాత పెన్షన్ అమలు చేయడం తప్ప ఏ ఇతర ప్రత్యామ్యాన్ని కోరుకోవడం లేదని, జాతీయ విద్యా విధానం లో లోపాలను సవరణలు చేపట్టి అమలు చేయాలని, ఎన్సీఈఆర్టీ సిలబస్ ను అమలు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛనిచ్చి ఎస్సీఈఆర్టీ సిలబస్ కు ప్రాధాన్య ఇస్తూ మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలో బోధ నేతర పనులు వలన విద్యా విధానం కుంటుపడుతుందని, బోధ నేతర పనులు చేయడానికి నాన్ టీచింగ్ సిబ్బందితో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని పాఠశాలల విలీనం ప్రతిపాదనలను రద్దు చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న పది లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ తదితర విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై కోరుతూ జాతీయస్థాయిలో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 తేదీన చలో ఢిల్లీ కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సూర్యుడు, శంకరమూర్తి, రాజశేఖర్, ఫణి భూషణ్, మురళి మోహన్, ప్రభాకర్ రెడ్డి, నాగేంద్ర చంద్రమోహన్, నారాయణ, అనిల్ , నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఉన్నంత వరకు.. మీ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

### తాడిమర్రిలో ఘనంగా అన్నగారి వర్ధంతి వేడుకలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :-** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు తాడిమర్రి మండలంలో మిన్నంటాయి. ఆదివారం ఉదయం నుంచే తెలుగు తమ్ముళ్లు, ఎన్టీఆర్ అభిమానులు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అన్నగారికి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. "జై ఎన్టీఆర్.. జోహార్ ఎన్టీఆరు అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో తాడిమర్రి వీధులు హోరెత్తాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగువారికి ఒక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం నివాళులకే పరిమితం కాకుండా, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల ఉత్తమ కార్యకర్త ముంటి మడుగు వినోద్ కుమార్ మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా రూ. 2లకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత అన్నగారిదే. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పడ్డారు. నేటి తరానికి ఆయనొక నిరంతర స్ఫూర్తిప్రదాత" అని పేర్కొన్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, గ్రామీణ స్థాయిలో కూడా వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ తెదేపా నాయకులు పాపానాయుడు ,భూషణ ,శ్రీనివాస్ రెడ్డి, మద్దినేని రమణ , ముంటిమడుగు వినోద్ కుమార్, రామ్మోహన్ రెడ్డి మేదిమాకులపల్లి ,బాబు , అల్లె నారాయణరెడ్డి, రంగయ్య , ముసుగు శ్రీనివాసులు , భాస్కర్ గౌడ్ , కుల్లాయి రెడ్డి , కాంతు రెడ్డి కార్యకర్తలు, తెలుగు యువత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట చెన్నప్ప

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి గా తోట చెన్నప్ప మూడో సారి ఏకగ్రవకంగా ఎన్నికయ్యారు.

ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘము అమరావతి రాష్ట్ర ఎన్నికలు రాష్ట్ర సంఘ కార్యాలయం గుంటూరు లో జరిగిన ఎన్నికలలోఎన్నికల అధికారిగా జి. సురేష్ నాయుడు కో అప్ రేటివ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## మెగా కుటుంబ అభిమాని జనసేన సీనియర్ కార్యకర్త చిరంజీవికి చేయూత..

### నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేసిన జనసేన లీగల్ సెల్ లాయర్ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార నాగేంద్ర



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం నారాయణపురం పంచాయతీకి చెందిన మెగా కుటుంబ అభిమాని, జనసేన సీనియర్ కార్యకర్త చిరంజీవి ఆర్థిక పరిస్థితిని గమనించి ఆయన జీవనోపాధికి కావలసిన నిత్యవసర సరుకులను, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు లాయర్ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర అందజేశారు. జనసేన పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో కార్యకర్తగా చిరంజీవి అందిస్తున్న సేవలు ఎనలేని వన్నారు. ఆయన త్వరగా కోలుకొని జనసేన కోసం పనిచేయాలని వారు ఆకాంక్షించారు. చిరంజీవికి అన్ని విధాల అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

## అమరాపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 18:** మండల కేంద్రమైన ఎన్ టి రామారావు అన్నగారి సర్కిల్ వద్ద ఈరోజు శ్రీ స్వర్గీయ ఎన్ టి రామారావు వర్ధంతి సందర్భంగా అన్నగారికి విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. మండల సింగల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ జెడ్పిటిసి జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు పిఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్లు దాదా పీర్, శేఖర్ గుప్తా, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ చన్నప్ప, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, అలాగే టిఎన్టియుసి కార్యదర్శిలు, బీసీ సెల్ కార్యదర్శిలు, అన్ని పంచాయతీల కన్వీనర్లు, బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, సర్పంచులు అనుబంధ కమిటీ సభ్యులు చెరువు నీటి సంఘం అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 30 వర్ధంతి

### కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.



మడకశిర మేజర్ న్యూస్ : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగాఎన్టీఆర్ విగ్రహానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## కోడిపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల పరిధిలోగల కోడిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు , మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు , ఆ తర్వాత ఎంపీటీసీ గంగాధర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి హిందూపురంలో తెదేపాను గెలిపించుకుంటున్నామని , ఆవిర్భావ సమయంలో ఎన్టీఆర్ హిందూపురం నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో కూడా గెలిచారని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జయకృష్ణ రెడ్డి బిసి సెల్ ఉపాధ్యక్షులు నాగరాజు మాజీ ఎంపిటిసి హనుమంత్ గౌడ్ సీనియర్ టిడిపి నాయకులు మురళీ శంకర్ రాజశేఖర్ రెడ్డి పెద్దన్న అశ్వార్థప్ప భాస్కర్ రెడ్డి కొత్త పల్లి నాగరాజు లక్ష్మీనారాయణ అక్కులప్ప నాగేపల్లి ఈశ్వర్ రెడ్డి నాగరాజు బాలు అజయ్ లక్ష్మీనారాయణ అరవింద్ ఆయకట్టు సర్పంచ్ హరిజయరాం పంచాయతీ కన్వీనర్ సతీష్,శ్రీకంటప్ప, తెదేపా నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు
# అన్న ఎన్టీఆర్

### కొత్త చెరువు లో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి





**కొత్త చెరువు మేజర్ న్యూస్:** పేదల సంక్షేమమే పరమావధిగా పనిచేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,హిందూపురం ఎంపీ పార్థసారథి లు కొనియాడారు. కొత్త చెరువు మండల కేంద్రంలో ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా తెదేపా మండల నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో తెదేపా శ్రేణులు ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త చెరువు లో ఏర్పాటు చేసిన వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని భావించిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు సినీ రంగంలో రాముడిగా కృష్ణుడిగా వెంకటేశ్వరుడిగా అద్భుత పాత్రలో నటించి ప్రజల మనసులో ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ఆతర్వాత రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి 9 నెలల్లో టీడీపీ అధికారంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం ,అభివృద్ధి సమాన స్థాయిలో అమలు చేస్తున్నారని కొనియాడారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు మరణించి 30 సంవత్సరాలు దాటిన నేటికీ తెలుగు వారి గుండెల్లో ఆయన పేరు చిరస్థాయిగా ఉండడానికి తెలుగువారికి నందమూరి తారకరామారావు చేసిన అభివృద్దే కారణమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించక ముందు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగేదని టిడిపి పార్టీ స్థాపన తర్వాత రాక్షస పాలన అంతం అందించి రాష్ట్రానికి విముక్తి కలిగించారన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం పథకం, పేదలకు ఇళ్ల నిర్మాణం తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని కొనియాడారు. పేదలే దేవుళ్ళు అంటూ పేద ప్రజలకు కోసమే పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి మరణించి 30 సంవత్సరాల అయిన నేటికీ ప్రపంచంలోనే తెలుగు ప్రజల గుండెల్లో ఆయన స్థానం స్థిరంగా ఉందన్నారు. చిత్ర పరిశ్రమకే కాకుండా తెలుగు ప్రజలకు ఎనలేని సేవ చేసిన మహా నేత నందమూరి తారకరామారావు అన్నారు.కరువు నిలయమైన రాయలసీమకు కృష్ణా జలాలను అందించడానికి హంద్రీనీవా పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొని ఆడారు. నందమూరి తారకరామారావు లేకపోతే రాయలసీమ నేటికి కరువు సీమ గా ఉండేది అన్నారు. దేశంలోని సంక్షేమ పథకాలకు రూపశిల్పి నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ, తనకు రాజకీయ అవకాశం కల్పించిన మహానేత నందమూరి తారకరామారావుగా పేర్కొన్నారు. తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించకపోతే బడుగు బలహీన వర్గాలకు జిల్లా పరిషత్ చైర్మన్ అవకాశాలు వచ్చేవా అని ఆయన అన్నారు. టిడిపి పార్టీ స్థాపించక ముందు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఒక బీసీ ఫోటో సైతం కనిపించలేదని టిడిపి స్థాపన తర్వాత బీసీ లకు జడ్పీ చైర్మన్ దక్కి జెడ్పీ కార్యాలయంలో బీసీ నేతల ఫోటోలు కనిపిస్తున్నాయన్నారు. టిడిపి స్థాపించక ముందు బీసీలకు పదవులు దక్కేవి కావని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలకు రూపశిల్పి నందమూరి తారకరామారావు అని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టింది కొత్తచెరువు ప్రజలనీ అన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయంలో నాదెండ్ల భాస్కర్ రావు కుట్రతో నందమూరి తారక రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన సమయంలో తిరిగి ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి కొత్తచెరువు లో ప్రారంభమైన ఉద్యమమే ప్రధాన కారణం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బతికించిన కొత్తచెరువు ప్రజలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి ప్రత్యేకంగా అభినందించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు,రామకృష్ణ, శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, బుక్కపట్నం చెరువు సాగునీటి సంఘం చైర్మన్ నవీన్ కుమార్ , లింగం నాయుడు, జిల్లా టిడిపి నేత సామకోటి ఆదినారాయణ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శ్రీరామ్ రెడ్డి, యజయప్రకాష్ ,టిడిపి మండల గౌరవ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ పి.వీ. శివప్రసాద్, బైరాపురం సర్పంచ్ రవీంద్ర, టిడిపి నేతలు శేషప్ప ,ప్రకాష్ ,కిష్టప్ప ,బండ్లపల్లి రాజు, చికెన్ సెంటర్ వెంకటేష్, కిరణ్ కుమార్, అప్ప కొండప్ప గారి సాయికుమార్, ,హర్ష, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, జేసిబి శ్రీనాథ్ ,ముద్దుపాటి రవి,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, కిష్టప్ప ,టిడిపి మహిళా నేత మాధవి,,రాధ ,భాగ్యమ్మ,మణి , టిడిపి నేతలు నల్లమడ శంకర్, టైలర్ కొండప్ప, శిల్పి భాస్కర్, సమితి చంద్ర, పల్లపు అనిల్,శివ , తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను టిడిపి నేతలు నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## యుగ పురుషుడు నందమూరి తారక రామారావుకు నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామ పంచాయతీలో టిడిపి నాయకులు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ పరిటాల రవీంద్ర చిత్రపటాలకు టిడిపి మండల, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నందమూరి తారకమారావు సినీ రంగంలో తన నటన ద్వారా.. ఆంధ్రుల ఆరాధ్య దైవంగా విరజిల్లారని.. అనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించి.. టిడిపిని పార్టీని స్థాపించి... తెలుగు ప్రజల ఐక్యతను చాటి చెప్పారని కొనియాడారు. పార్టీ స్థాపించిన కొద్దికాలంలోనే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కొనియాడారు.

## లేపాక్షి లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ తర్వాత నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎన్టీఆర్ స్థాపించారని ఆనాటి నుండి తెలుగోడు గర్వపడేలా పార్టీ నడుచుకుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా హిందూపురం లో ఆయనతో ప్రారంభమైన శాసనసభ విజయం ఇప్పటికీ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ప్రజలకు,అభిమానులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప , సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, కంచి సముద్రం చంద్రశేఖర్, ఎంపీటీసీ గంగాధర్, కోడిపల్లి నాగరాజు , సతీష్, నాగరాజు,బయనపల్లి రవి, లేపాక్షి గోవిందు, డిష్ మంజు, గలిబి పల్లి శివశంకర్, లేపాక్షి మూర్తి, అరుణ, శివానంద, సిద్దు, నాయనపల్లి వీరశేఖర్ , అనిల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలమత్తూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చిలమత్తూరు మేజర్ న్యూస్:- సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగువారి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా సగర్వంగా నిలిపిన మహా మనిషి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా బస్టాండు అవరణము లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొని ఆడారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు దని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రంగారెడ్డి మరియు సీనియర్ నాయకులు నందీశప్ప అశ్వ తప్ప , గౌరీ శంకర్ , లక్ష్మీనారాయణ యాదవ్ తిప్పారెడ్డి , శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నాగరాజు యాదవ్ , క్రైన్ మల్లీ, మూర్తి,మరియు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏలో దివంగత ఎన్టీఆర్ వర్ధంతి..

**ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జె.ఎన్.టి.యు. అనంతపురము విశ్వవిద్యాలయములో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని పరిపాలన భవనంలో నిర్వహించారు. కళాశాల ఆడిటోరియం దగ్గర ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి, యూనివర్సిటీలో నందమూరి తారక రామారావు చిత్ర పటానికి జె.ఎన్.టి.యు.ఎ. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఎంతో ముందు చూపుతో అమలు చేసిన సంక్షేమ పథకాలు సంస్కరణలు ఎప్పటికీ తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసి లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు. విద్యారంగంలో కూడా ఆయన చేసిన సంస్కరణలు స్ఫూర్తిదాయకమని రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య అన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వసుంధర కళాశాల సిబ్బంది అధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పూల మాలల వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య ఎ.పి. శివకుమార్, ఆచార్య దిలీప్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ వెంకట శివారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య కళ్యాణ్ కుమార్, డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి, డి ఆర్, ఏ ఆర్ లు, వి.సి. పి.ఎ. లు, రిజిస్ట్రార్ పి.ఎ. భోధన, భోధనేతర సిబ్బంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఆసక్తిగా సాగిన జనసేన కబడ్డీ పోటీలు..

**అనంతపురం పై గెలుపుతో విజేతగా నిలిచిన ప్యాపిలి జట్టు..**

**విజేతలకు మెమెంటో నగదు బహుమతులు అందజేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ ఛైర్మన్ టిసి వరుణ్**

**పటిష్ట ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి రాయల్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అచ్చమైన పల్లె పండగకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జనసేన ఆధ్వర్యంలో నారాయణపురం పంచాయతీలో కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు ఎంతో ఆసక్తిగా సాగిన ఈ పోటీలకు నిర్వాహకులు, జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు పటిష్ట ఏర్పాట్లు చేశారు. గ్రామ పెద్దలతో పాటు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ ఛైర్మన్ టి సి వరుణ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పోటీలను పర్యవేక్షించారు. రెండవ రోజు ఫైనల్ మ్యాచ్ అనంతపురం, ప్యాపిలి జట్ల మధ్య ఎంతో ఆసక్తిగా సాగింది. ఈ పోటీలో ప్యాపిలి జట్టు గెలుపొంది విజేతగా నిలిచింది. మొదటి బహుమతి ప్యాపిలి జట్టుకు రూ. 30 వేలు, రెండవ బహుమతి అనంతపురం జట్టుకు రూ. 20,000, మూడవ బహుమతి తాడపత్రి జట్టుకు రూ. 10 వేలు, నాల్గవ బహుమతి నారాయణపురం జట్టుకు రూ. 5 వేలుతోపాటు మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా టి సి వరుణ్ మాట్లాడుతూ.. ఈ కబడ్డీ పోటీలు ఎంతో ఆసక్తిగా సాగాయని.. 25 జట్లు ఈ పోటీలలో పాల్గొనడం, రెండు రోజులపాటు పోటీలు ఆసక్తిగా సాగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతలో ఎంతో ప్రతిభ దాగి ఉందని, దాన్ని వెలికి తీసేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించిన రమణ, లాల్ స్వామి లను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు క్రీడలను ప్రోత్సహిస్తుందని వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు ఇంద్ర కిరణ్ కుమార్, సంజీవిరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేధార వెంకటేష్, నగర కార్యదర్శి సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, నారాయణపురం గ్రామ పెద్దలు బళ్లారి తిరుపతయ్య, పెండ్యాల వెంకటప్ప, ఎత్తు రాజుల ప్రసాద్, వల్లం శెట్టి నాగరాజు, బళ్లారి వెంకటేశు, కంట సతీష్, కంత సుధాకర్, మామిళ్ళ రాము, పూలశెట్టి నారాయణస్వామి, పూల శెట్టి గణేష్, పావురాల బాబు, యనముల నాగార్జున, చాకలి జగన్, .ఆరిఫ్, అజయ్, సునీల్, బళ్ళారి తిలక్, మరియు నారాయణపురం గ్రామ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యన్టీఆర్ జీవితం ఓ అధ్యయన పర్వం: మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 18:** మండల పరిధిలోని గొల్ల మరన పల్లి గ్రామం నందు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప మరియు హేమావతి గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కే నరసింహమూర్తి, సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు హేయ్ సార్ అయినారు. ఈ కార్యక్రమంలో దివంగత ఎన్టీఆర్ జీవితం వక్తలు మాట్లాడుతూ నటనాజీవితం, రాజకీయజీవితం రెండూ భావితరాలు అధ్యయనం చేయవలసిందేనని పిలుపునిచ్చారు. ఇక ఆయన వ్యక్తిగత జీవితంలోని క్రమశిక్షణ, దీక్ష, పట్టుదలను కూడా జెన్ జెడ్ అలవరచుకుంటే విజయపథం వారి దరికి చేరుతుందని చెప్పవచ్చన్నారు. సినిమాల్లో సందేశాలు ఇవ్వడమే కాదు వాటిని ఆచరించి చూపిన ఘనుడాయన!రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం పరిపాటి–తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత కూడా యన్టీఆర్ సొంతం. యన్టీఆర్ నటజీవితం, రాజకీయజీవితంపై ఎన్నెన్నో పుస్తకాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి.. నిజం చెప్పాలంటే తెలుగువారికి యన్టీఆర్ ఓ తెరచి ఉంచిన పుస్తకం... యన్టీఆర్ నటనాపర్వంలోని పలు అధ్యాయాలు, రామారావు రాజకీయ రంగంలోని అనేక పర్వాలు తెలుగువారికి సుపరిచితాలు. యన్టీఆర్ మరణించిన తరువాత వెలుగు చూసిన తరాలు సైతం ఆయన పట్ల అభిమానం పెంచుకొని, లోతుగా ఆయనను అధ్యయనం చేస్తూ ఉండడం విశేషం... ఎందుకంటే ఆ చిత్రాలను రూపొందించిన వారి కంటే యన్టీఆర్ గురించి జనానికే బాగా తెలుసు... అందువల్లే సదరు చిత్రాల్లో జనానికి ఏ వైవిధ్యమూ కనిపించలేదన్నారు. దీనిని బట్టే తెలుగువారు యన్టీఆర్ తమ గుండె గుడిలో ఎలా ఆరాధిస్తున్నారో అర్థమవుతుందని, యన్టీఆర్ నటనాజీవితం అనితరసాధ్యం ! శ్రీరామ, శ్రీకృష్ణ, రావణ, సుయోధన పాత్రల్లో యన్టీఆర్ అభినయం అలరించిన తీరు మరపురానిది– మరువలేనిదని విరించుకున్నారు. పేద పీడిత ప్రజలు అన్నాన్ని రుచిచూసిన కాలం అది ఎన్టీఆర్ కాలమే అని పునరుద్ఘాటించారు. ఇక రామారావు నటించిన జానపద, చారిత్రక, సాంఘికాల విషయానికి వస్తే సదరు చిత్రాలు సాధించిన విజయధ్వనులు ఈ నాటికీ మారుమోగుతూనే ఉన్నాయి. రాజకీయరంగంలోనూ రామారావు పయనం అదే తీరున సాగింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఘనత యన్టీఆర్ సొంతం, ఇక రాజకీయాల్లో ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాల్లోనూ అమలవుతూనే ఉండడం గమనార్హం! ఉదాహరణకు నేటికీ అమలవుతున్న హంగ్రీనీవా ప్రాజెక్టు ప్రదాత ఎన్టీఆర్ ఏ అని తెలియజేశారు. ఇంతటి ఘనచరితగల నందమూరి తారకరాముడిని 'భారతరత్న'తో గౌరవించాలన్నదే అభిమానుల అభిలాష! యన్టీఆర్ దివికేగి 30 సంవత్సరాలయిన సందర్భంగానైనా నటరత్న కీర్తికిరీటంలో భారతరత్న చేరుతుందేమో చూడాలని పేర్కొన్నారు. అలానే గొల్ల మారనపల్లి గ్రామాభివృద్ధి కోసం సీసీ రోడ్డు డ్రైనేజీ మరియు తారు రోడ్డు అనుసంధానం చేసి గ్రామంలోని రంగనాథ స్వామి మరియు చిత్రలింగేశ్వర దేవస్థాన అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు సహకారాలు అందించాలని రామచంద్రప్ప ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, జెడ్పిటిసి పీఆర్ నరసింహమూర్తి, టీఎన్టీయుసి మాజీ ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, జయ కుమార్, కన్వీనర్ తిప్పజ్జ, క్లస్టర్ కన్వీనర్లు నవీన్, కృష్ణమూర్తి, నాకొనపల్లి మంజునాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, టిడిపి నాయకులు ఎం నాగరాజ్, గురుసిద్దప్ప, చన్నప్ప, విరప సముద్రం మంజునాథ్,రిటైర్డ్ టీచర్ చిక్కన్న, మాజీ ఎంపిటిసి శివకుమార్, దయానంద్, బిఎస్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప, డీలర్ తిరుమలేష్, టెంపర్ రంగనాథ, సీతారాం, ఈరమల్లప్ప, లోకేష్, మాజీ డీలర్లు రంగప్ప, చిత్తన్న, చిక్కన్న, ఓబులరాజు, నాగరాజు, గోవిందప్ప, సంఘం సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు ప్రత్యేక సంఖ్యలు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యులు రామాంజినమ్మ కు ఘన సన్మానం...



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- రాష్ట్ర నూతన ఎస్సీ కమిషన్ సభ్యులు రామాంజినమ్మ ను ఎం. ఈ ఎఫ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి దుశ్యాలవాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాంజనమ్మ ను రాష్ట్ర ఎస్సీ కమిషన్ లో సభ్యులు గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి రాష్ట్ర నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి..

### సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివజ్ఞత నందమూరి తారకరామారావు 30 వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో స్థానిక సర్వజన ఆస్పత్రి వద్ద వందలాది మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పోలన్న మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అఖండ విజయం సాధించిన మహా నేత నందమూరి తారక రామారావు అన్నారు. సంక్షేమ పథకాలకు అధ్యులుగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్న అంటే అది ఆయన దూర దృష్టికి నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేస్తామని పోలన్న అన్నారు. కార్యక్రమంలో వడ్డే వెంకటేశులు, వడ్డే కిషోర్ భాష సత్యమయ్య లక్ష్మణ్ తో పాటు పెద్ద సంఖ్యలో దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ముక్తియార్ భాష

# జన్మదిన వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన, బీజేపీ మిని స్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ బోర్డు సభ్యులు డాక్టర్ ముక్తియార్ భాష జన్మదిన వేడుకలు ఆదివారం ముక్తియార్ యువసేన ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, యు వకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలి పారు.వేడుకలో యువసేన నాయ కులు మాట్లాడుతూ డాక్టర్ ముక్తియార్ భాష ఈ ప్రాంత ప్రజల కు నిరంతరం సేవలం దిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ప్రశంసించారు.ముఖ్యంగా పేద విద్యా ర్థులకు విద్యాపరంగా చేయూతనిచ్చే కార్య క్రమాల్లో ముందుండి, సమాజ సేవను జీవిత లక్ష్యంగాకొనసాగిస్తున్నారని కొనియాడా రు. అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే వ్యక్తిత్వ మే ఆయనను ప్రజల మనసుల్లో నిలిపిందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత అభివృద్ధి, యువత సాధికారత, విద్యా ప్రోత్సాహం వంటి అంశాలపై డాక్టర్ ముక్తియార్ భాష చేస్తున్న కృషి అమోఘమని.. ఇలాంటి సేవాభావం కలిగిన నాయకులు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన సేవలు కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ముక్తియార్ యువసేన నాయ కులు రవి నాయక్, హరి నాయక్ తో పాటు పలువురు యువకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభ రితంగా నిర్వహించారు.

## నందమూరి తారక రామారావు

# 30వ వర్ధంతి

### కార్యక్రమం లో పాల్గొన్న తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర,మేజర్ న్యూస్:** తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎడారిగా మారిన కరువు సీమను సస్యశ్యామల చేయడానికి హంద్రీనీవా సృజల స్రవంతి పథకానికి ఆనాడే రూపకల్పన చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజలకు రెండు రూపాయలకే కేజీ బియ్యాన్ని ప్రతి కుటుంబానికి వేరే విధంగా కృషిచేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని ఆయన తెలిపారు. తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తన నటనతో శ్రీకృష్ణుడు, రాముడు వంటి దేవతల నిజస్వరూపాలను ప్రతిబింబంలా చూపించిన నటుడు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించి మరెన్నో సంక్షేమ





అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేసి ఆచరణలో తెచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావు అని ఆయన తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడు అడుగుజాడల్లో మనమందరం పయనించాలని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ బాబు అడుగుజాడల్లో పార్టీ చాలా పటిష్టంగా పయనిస్తుందన్నారు.. ఎన్టీఆర్ పేద ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చడంలో భాగంగా ప్రభుత్వ ఇంటి పట్టాలను మంజూరు చేసే వంటి బృహత్తర కార్యక్రమాలను ఆచరణలోకి తెచ్చారని వారి ఆశయాలను కొనసాగించే విధంగా ఈనెల 23వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో యువ నాయకులు మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున 10 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరవుతారన్నారు. కావున నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు, సింగల్ విండో అధ్యక్షులు, కన్వీనర్లు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం నిరంకుశ వైఖరి కారణంగానే సంఘాన్ని వీడ వలసి వచ్చింది..!



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ ( 257) ను వీడుతున్నందుకు ఒకింత బాధగా ఉంది. రెండున్నర దశాబ్దాల ప్రస్థానంలో సామాన్య కార్యకర్తగా సబ్ కమిటీ సభ్యునిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కౌన్సిలర్ గా అనేక స్థాయిల్లో ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఏపీటీఎఫ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను . కొంతమంది ప్రచారం చేస్తున్నట్లు పదవులు రానందుకు ఏపీటీఎఫ్ 257 ను వీడడం లేదని ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి మాజీ రాష్ట్ర కౌన్సిలర్ హనుమప్ప స్పష్టం చేశారు. పదవుల కోసం ఏపిటిఎఫ్ 1938 లో చేరడం లేదు. పనిచేసే క్రమంలో పదవులు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. కొత్త తరం ఎదిగే క్రమంలో పాతతరం పదవులు వదులుకోవడం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం సంఘాల మనుగడకు అవసరమని నా అభిప్రాయం అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మాత్రమే మారింది, ఉపాధ్యాయుల సమస్యలు మారలేదు. ఉపాధ్యాయుల జీతము మారలేదు, జీవితము మారలేదు. ప్రభుత్వం ఏదైనా, పాలకులు ఎవరైనా ఉపాధ్యాయ సమస్యల సాధనే సంఘానికి అజెండాగా ఉండాలని, అయితే గత రెండు సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ (257) రాష్ట్ర సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధనను గాలికి వదిలేసి పాలకవర్గం మెప్పుకోసం ముందుకు వెళుతుంది అనేది నాతో పాటు రాష్ట్రంలో చాలామంది ఏపీటీఎఫ్ (257) నాయకుల అభిప్రాయం ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ మద్దతుతో రఘువర్మ పోటీ చేయడం ఒక ఉదాహరణ ఉపాధ్యాయ అజెండా వీడిన రాష్ట్ర సంఘం నిర్ణయాల ఫలితమే రఘువర్మ ఓటమి. దీనిని ప్రశ్నిస్తే సంఘ భావజాలం మారుతుందని పాలకపక్షం కనుసన్నల్లో సంఘం పనిచేస్తుందని వివరిస్తే నిరంకుశంగా అలాంటి వారిని సంఘం నుండి సస్పెండ్ చేయడం రాజకీయ కుట్రలతో ఓడించడం సహించలేక ఆత్మ గౌరవం కోసం ప్రజాస్వామ్య విలువలతో నడుస్తున్న ఏపీటీఎఫ్ 1938లో నాతోపాటు ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూరు, గుంతకల్ మున్సిపాలిటీ మండలాల కు చెందిన నా అనుచరులు 50 మంది ఏపీటీఎఫ్ (257)నుండి ఏపీటీఎఫ్ 1938 లో చేరుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాద నాయకులు కార్యకర్తలు ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర నాయకత్వ నియంతృత్వ పోకడలు నచ్చక సంఘాన్ని వీడడానికి సిద్ధంగా ఉన్నారని హనుమప్ప తెలిపారు.

## కలియుగ పురుషుడు నందమూరి తారకరామారావు

- ఆయన సాంఘిక సినిమాల వల్లే దేవుళ్ళ గుర్తుకొస్తున్నారు
- ఎన్టీఆర్ జ్ఞాపకార్థం నాటిక ప్రదర్శన
- కూటమినాయకులు శ్రీరామ్, చిలకం, సంధిరెడ్డి, కగ్గోలు

**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశవ్యాప్తంగా నందమూరి తారకరామారావు కలియుగ యువపురుషుడని కూటమి నాయకులు పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదనరెడ్డి, సంధిరెడ్డి శ్రీనివాసులు, కగ్గోలు హరీష్ బాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని





పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ధర్మవరం కాలేజీ గ్రౌండ్ నందు 10 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డ్రామా మాస్టర్లచే ఏర్పాటు చేసిన నాటికను అట్టహాసంగా ప్రారంభించారు. అంతకు మునుపు కరాటే, ఎన్టీఆర్ సినిమాలోని పాటలకు పలువురు కళాకారులు డ్యాన్సులతో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ డ్రామా టీడీపీ నాయకులు తలారి చంద్రమోహన్ బాబు, అశ్వర్థనారాయణ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నిష్ణాతులైన ఆర్టిస్టులతో నిర్వహించిన నాటిక ప్రదర్శన పట్టణ వాసులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్, దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్, మహేష్ చౌదరి, సందారాఘవ, రాంపురం సీనా, బొట్టు కిష్ట, సబ్జెల్ వెంకటేష్, జింకల రాజన్న, బాబ్జి, పూజ మొబైల్ సాయి, విజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30 వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలంలో తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించబడింది. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం వీరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గుడిబండ మండల అధ్యక్షులు డి. లక్ష్మీ నరసప్ప , సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప , ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ , క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్, మడకశిర అనుబంధ కమిటీ మైనార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ నజీర్ మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ వర్ధంతి మండలంలో ఘనంగా నిర్వహించారు.

## అగళి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



అగళి మేజర్ న్యూస్ మండల కేంద్రమైన అగళి లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు చేరుకొని ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగలి బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు రెండు రూపాయలకే కేజీ బియ్యాన్ని ప్రతి కుటుంబానికి చేరే విధంగా కృషి చేసిన మహనీయుడు, తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానుభావుడు, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాల రూపకల్పన చేసి అమలు చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో మనమందరము పయనించాలని వారి ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడుచుకోవాలని తెలిపారు. ఈనెల 23వ తేదీన మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా మడకశిర నియోజకవర్గంలోని పదివేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని మడకశిరలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో పేద ప్రజలకు సొంతింటి కలలు నెరవేర్చడంలో భాగంగా పేదలకు ఇంటి నివేషన పట్టాలను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండోచైర్మన్ కుమారస్వామి,, పి శివప్ప, శ్రీనివాస్ మూర్తి,రమేష్, శివరాములు, నారాయణప్ప షౌకత్, శివన్న, లైన్ మాన్లు తిప్పేస్వామి నరసింహమూర్తి మల్లేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండ కమర్ల, ఓడిసి గ్రామాలలో ఆదివారం స్వర్గీయ ఎన్.టి. రామారావు 30వ వర్ధంతిని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కొండకమర్ల ఎన్టీఆర్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అలాగే ఓడిసి బైపాస్ రోడ్డు నందు నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఆయన ఈ రాష్ట్రానికి చేసిన సేవలు గురించి పేర్కొన్నారు. అటు సినిమారంగంలో ఇటు రాజకీయ రంగంలో బడుగు,బలహీన వర్గాల వారికి సముచిత స్థానం కల్పించిన మహోన్న మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, అల్లా బకాష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం వలి, మస్తానమ్మ, శ్రీనివాసులు, షబ్బీర్, ఎస్సీ సెల్ నాయకులు గంగాద్రి, చాంద్ భాషా రామాంజనేయులు, చిన్న రాయుడు , ఆంజనేయులు, చెన్నకేశవులు, అబ్బులుతో పాటు పలువురు నాయ కులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మరణం లేని మహారాజు ఎన్టీఆర్

### కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మరణం లేని మహా రాజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో తెలుగు దేశం పార్టీ స్తూపం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పలువురు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని సమాజమే దేవాల యం ప్రజలే దేవుళ్ళు అని సిద్ధాంతంతో సంక్షేమ పాలన అందించారని. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే ధ్యేయాన్ని ప్రవేశపెట్టారని, తెలుగు జాతి ఔన్నత్యానికి పాటుపడి, ప్రపంచమే తెలుగువారిని గుర్తించేలా చేసిన ఘనత ఎన్టీ రామారావు దని, పేదలకు తెలుగువారికి అండగా తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల వద్దకే వెళ్లి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకుని అనేక సంక్షేమ పథకాలను పేదల కోసం ప్రవేశపెట్టిన ఘనత అయనదని, ఆ కాలంలోనే ఢిల్లీని సైతం ఉనికించి ప్రపంచమే తెలుగు వారి గురించి మాట్లాడేలా చేసిన నందమూరి తారక రామారావు నిరంతరం ప్రజల కోసం



పరితపించారని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ పాలనంది స్తున్నారని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ దాదం వెంకట శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, నాగభూషణ నాయుడు, సీనియర్ మైనార్టీ నాయకులు బార్ బషీర్ అహ్మద్, సింగల్ విండో ప్రెసిడెంట్ వెంకటర మణ, తనకల్లు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ లు తవలం వేణు, ఎద్దుల అంజనప్ప, సర్పంచులు జొన్న హర్షవర్ధన్ నాయుడు, నాగరాజు, రమణారెడ్డి, సూర్య నారాయణ, యువ నాయకులు సతీష్ చౌదరి, కిరణ్ నాయుడు, బీసీ మండల అధ్యక్షులు కదిరి సాని దేవేంద్ర గౌడ్, దేవలం వేణు, బావాజీ, తిరుపాల్, రాజ రెడ్డి, రమణ రెడ్డి, లక్ష్మి నారాయణ, నాసు నర్సింహులు, మాజీ వెంకటరమణ, డీలర్ అదెప్ప, సుబ్బయ్య, బట్టి హైదర్ వలితో పాటు కార్యకర్తలు తదిత రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మహనీయునికి ఘన నివాళి

### - ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండలం పరిధిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ 6 మండలాల టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి, తెలుగు ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేశారు. దేశ రాజకీయాల్లో తెలుగు వాళ్ళు తీసిపోరని, ఢిల్లీ గద్దె మీద తెలుగుబిడ్డను కూర్చో పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చారు. పేదలకు రూ. 2/-కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి, ప్రతి పేదవాని ఆకలి తీర్చిన "పేదల దైవం అన్న ఎన్టీఆర్. పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథముగా పక్కా ఇళ్లు కట్టించిన ఘనత ఎన్టీఆర్ గారిదేనన్నారు. వృద్ధ్యాప్యంలో ఉన్నవారికి ఆసరాగా, భర్తను కోల్పోయిన మహిళలకు అండగా, దివ్యంగులకు చేయూత గా పెన్షన్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్. బడికి వెళ్లే ఏ బిడ్డ ఆకలితో ఉండకూడదని "మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. గురుకుల పాఠశాలలను ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యను అందించిన పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్. అధికారంలో బీసీ లకు ఆనాడే 20% రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు అధికారాన్ని చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు యస్.సి. లకు 14% నుండి 15%, ఎస్టీ లకు 4% నుండి 6% వరకు పెంచారు. అలాగే మైనారిటీలకు రాజకీయంగా స్థానిక సంస్థల్లో కో-ఆప్షన్ పదవులు కల్పించి, మైనార్టీ లకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మహిళలు కు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, "అన్నా" అనే పదానికి నిర్వచనం చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్. మహిళా విశ్వవిద్యాలయం స్థాపించి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ భూమికి శిస్తు రద్దు చేశారు. రైతాంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికారుల పై ఆధారపడకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి, యాజమాన్య హక్కుని కల్పించారు. బ్రిటిష్ వారు వదిలి వెళ్ళిన తాలూకా వ్యవస్థ ను రద్దు చేసి, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలాలు ఏర్పాటు చేసిన పరిపాలనా దక్షుడు అన్న ఎన్టీఆర్ ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా,ఉపాధ్యక్షులు దందువారిపల్లి ఆదినారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజా, మాజీ సర్పంచ్ జొన్నరామయ్య, జిల్లా టీడిపి అధికార ప్రతినిధి ఓబుల్ పతి, డీలర్ సుధాకర్, రాచమల్లు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులపై దాడి హేయమైన చర్య..

### నగరంలో భారీ శాంతి ర్యాలీ..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: గాస్పల్ అసెంబ్లీ చర్చ్ ఆధ్వర్యంలో కొర్రకోడు గ్రామంలో క్రైస్తవులపై జరిగిన దాడికి నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతపురం నగరంలోని కోర్ట్ రోడ్డు నుండి ర్యాలీ ప్రారంభమై క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా కొనసాగి ఎస్ఐయు చర్చి వద్ద ర్యాలీ ముగించారు. కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో శాంతి సందేశం ఇచ్చేందుకు క్రిస్టియన్ మత పెద్దలు గ్రామానికి చేరుకోగా అక్కడ ఉన్న మతోన్మాదులు వాహనాలపై మూకుమ్మడి దాడులు నిర్వహించి విధ్వంసం సృష్టించారని గాస్పల్ అసెంబ్లీ చర్చ్ సంఘ కాపరి వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సంఘటనకు నిరసనగా నగరంలోని చర్చి సభ్యులు పాస్టర్లు, భక్తుల ఆధ్వర్యంలో కోర్ట్ రోడ్ నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. స్వతహాగా తాము శాంతికాముకులమని రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కులు భంగం కలిగిస్తూ ఉన్మాదులు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొర్రకోడు సంఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని నాన్ బెయిలబుల్ సెక్షన్లతో కఠినంగా శిక్షించాలని, మునుముందు




క్రైస్తవులపై దాడులు చేయాలంటే మతోన్మాదులు భయపడేలా వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ శాంతిర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాస్పల్ హాల్ సంఘ పెద్దలు ఆదినారాయణ, హెరాల్డ్, దేవవరం, నవీన్, శాంతిర్యాలీ ప్రోగ్రాం డైరెక్టర్ .. ఏపిసిసి రాష్ట్ర కార్యదర్శి కాంతి జాన్ వెస్లీ, పాస్టర్ల సంఘం అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు,మోజెస్ అనిల్ కుమార్, బందెల రాజు, విజయ కుమారి, ఏఐసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరారి విక్టర్ డేనియల్, జిల్లా అధ్యక్షుడు విల్సన్, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి జానీ జిల్లాలోని అన్ని చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు పెద్ద ఎత్తున ఈ శాంతి ర్యాలీలో పాల్గొని జయప్రదం చేశారు.

## నందమూరి తారకరామారావుకు టిడిపి నాయకుల ఘన నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తెలుగు జాతి ఆణిముత్యం, సినీ నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని శనివారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి రామారావు చిత్రపటానికి రూరల్ మాజీ మండల కన్వీనర్ చల్లా జయ కృష్ణ, కక్కలపల్లి కాలనీ పంచాయతీ అధ్యక్షులు నల్లాని రంగనాయకులు, పథకమూరి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, గుంటూరు సురేష్ రామకృష్ణ రాఘవరెడ్డి, భీమా, వెంకటేష్ ,బాబా, రాజేంద్ర చలపతి ,రామాంజి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## తెలుగు ప్రజల దిశ, దశను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీ రామారావు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, చరిత్ర ఉన్నంతవరకు తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే యుగ పురుషుడు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నగరంలోని జడ్పీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి ఎమ్ ఎస్ఎం ఈ చైర్మన్ చౌడికి కృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. తెలుగు జాతి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసి, గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారనీ కొనియాడారు.ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన వరం అని కొనియాడారు.ఆ మహనీయుని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో సాగడమే నిజమైన నివాళి అని కొనియాడారు.

### నందమూరి తారక రామారావు

## 30 వ వర్ధంతి వేడుకలు

ఆలం వెంకట నరసనాయుడు



**నార్పల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆలం వెంకట నరసానాయడు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంలో ఆలం వెంకట నరసానాయిడు మాట్లాడుతూ వ్యవస్థాపకులు, నటుడు సౌర్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్యడు ఎన్టీఆర్ ఆశయ సామాన్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలి అనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి, ప్రతి పెడవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కర్ణాటక మద్యం విక్రేతలు

## అగళి మహిళ ఎస్సై పై దాడి

**అగళి మేజర్ న్యూస్:** అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరూ అగళి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శోభారాణిపై దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అగళి మండలంలో వివిధ గ్రామాలకు డాబా హొటళ్లకు అక్రమ కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో మండే మారమ్మ గుడి దగ్గర ఇరిగేపల్లి మల్లికార్జున కు చెందిన హొటలలో తనిఖీ నిమిత్తం ఎస్సై శోభారాణి తన సిబ్బందితో వెళ్లి ఆదివారం సాయంత్రం తనికి చేశారు. తనిఖీలో మల్లికార్జున మరియు అతని కూతురు కీర్తన కలసి కర్ణాటక మద్యం కలిగి ఉండి అమ్ముచున్నందున 180 పాకెట్లు రాజా విస్కీ 90 ఎం.ఎల్ పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మల్లికార్జున కీర్తనలు కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పోలీస్ కేసు నుండి తప్పించుకోవాలని ఉద్దేశంతో వారు ఉన్నపలంగా ఎస్సై శోభారాణిపై చేయి చేసుకున్నారు. ఈ మేరకు పోలీసు విధులకు ఆటంకం కలిగించినారని అగళి ఎస్సై శోభారాణి ఫిర్యాదు మేరకు అగళి పోలీస్ స్టేషన్లో కీర్తన మల్లికార్జునలపై ఏఎస్ఐ శ్రీరాములు కేసు నమోదు చేశారు ఈ క్రమంలో గుడిబండ ఎస్సై ఎం. రాజు కుల్లాయప్ప కీర్తన మల్లికార్జునలను అరెస్టు చేసి అగళి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు విచారణ చేస్తున్నారు.

# వేపకు డైబ్యాక్ సెగ.. అంతరించిపోతున్న అపర సంజీవని

**గార్లదిన్నె మేజర్ న్యూస్: పచ్చదనానికి ప్రాణవాయువు అయిన వేప మౌనంగా కూలిపోతుంటే -- రేపటి తరానికి మిగిలేది పశ్చాత్తాపమేనా? పల్లె గడపల నుంచి పట్టణాల రహదారుల దాకా ఒకప్పుడు నీడనిచ్చిన, ఆరోగ్యానికి అండగా నిలిచిన వేప చెట్లు నేడు మౌనంగా కూలిపోతున్నాయి. ఆయుర్వేదానికి ప్రాణం, వ్యవసాయానికి రక్షణ కవచం, గ్రామీణ వైద్యానికి చిరునామా అయిన వేప--- ఇప్పుడు ఒక "నిశ్శబ్ద శత్రువు" బారిన పడింది. పచ్చదనం మోడువారిపోతుంటే, మన సంస్కృతిలోని ఆనవాళ్లు కళ్లముందే కరిగిపోతున్నాయన్న ఆందోళన ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. ఇది కేవలం ఒక చెట్టుకు వ్యాధి మాత్రమే కాదు ఇది పర్యావరణ సంక్షోభానికి ముందస్తు హెచ్చరిక...**

### ముప్పేట దాడి: ఎందుకు వేప చెట్లు ఎండిపోతున్నాయి?

వేప చెట్లు ఒకే కారణంతో కాదు ఒకదానికొకటి తోడై పనిచేస్తున్న బహుముఖ దాడులతో బలహీనమవుతున్నాయి.

డైబ్యాక్ (ఞఅవమొుఎ)ఎ)లి -- ప్రాణాంతక శిలీంధ్ర వ్యాధి

ఈ వ్యాధి ఫోమోప్సిస్ అజాడిరాక్టే అనే శిలీంధ్రం వల్ల వస్తుంది.

లక్షణాలు:

పై నుంచి కిందకు కొమ్మలు ముదురు గోధుమ రంగులోకి మారడం

ఆకులు, చిగుర్లు ఎండిపోవడం

పువ్వులు వికసించకపోవడం

పండ్లు రాలిపోవడం

చివరికి చెట్టు మొత్తం ఎండిపోవడం

ఇది నెమ్మదిగా వ్యాపించినా చెట్టు మొత్తాన్ని చంపే ప్రమాదకర చంపే వ్యాధి.



### టీ మస్కిటో బగ్‌లి -- లోపలి ద్వారాలు తెరుస్తున్న కీటకం

ఈ కీటకం వేప చిగుళ్ల నుంచి రసాన్ని పీల్చి వేస్తుంది.

ఇది చేసిన గాయాల ద్వారానే శిలీంధ్రాలు చెట్టు లోపలికి ప్రవేశిస్తాయి.

ఈ వ్యాధికి ఇది ప్రధాన సహాయకుడుగా పనిచేస్తుంది.

పరాన్నజీవి (లోరాంథస్)లి -- చెట్టును లోపల నుంచే ఖాళీ చేసే శత్రువు

పిచ్చుకల ద్వారా వ్యాపించే ఈ పరాన్నజీవి మొక్క, వేప కొమ్మలపై పెరిగి చెట్టులోని పోషకాలను పీల్చి చెట్టును నిస్సహాయంగా మారుస్తోంది.

వాతావరణ మార్పులు --లి వ్యాధులకు అనుకూల వాతావరణం అకాల వర్షాలు

గాలిలో అధిక తేమ ఉష్ణోగ్రతల మార్పులు ఈ పరిస్థితులు శిలీంధ్ర వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదపడుతున్నాయి..

**సంరక్షణ చర్యలు:** వేపకు పునర్జన్మ ప్రసాదిద్దాం!లి

వేపను రక్షించడం ఇంకా ఆలస్యం కాలేదు. సకాలంలో సరైన చికిత్స అందిస్తే చెట్టు తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

లికత్తిరింపులు ఓ బోర్డో మిశ్రమంలి

వ్యాధి సోకిన కొమ్మలను

ఎండిపోయిన భాగం కంటే 3 అంగుళాల దిగువకు కత్తిరించాలి ఆ కొమ్మలను వెంటనే తగులబెట్టాలి

కత్తిరించిన చోట 1% బోర్డో మిశ్రమం

(మైలతుత్తు ం సున్నం పేస్ట్) పూయాలి ఇది శిలీంధ్ర వ్యాప్తిని అడ్డుకుంటుంది.

నియంత్రణ పద్ధతులులి (సేంద్రియ పద్ధతి)

### మట్టిలో వేయడం:

250 గ్రా. ట్రైకోడెర్మా విరిడిని

50 కిలోల పశువుల ఎరువుతో కలిపి

చెట్టు మొదట్లో వేయాలి

### పిచికారీ:

లీటరు నీటికి 10 గ్రా. సుడోమోనాస్

చెట్టు అంతా తడిసేలా పిచికారీ చేయాలి

ఇది సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

లిరసాయన చికిత్సలి (తీవ్రత ఎక్కువైతే మాత్రమే)

లీటరు నీటికి

3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా

1 గ్రా. కార్బెండిజమ్

15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి

టీ మస్కిటో బగ్ నియంత్రణకు

2 మి.లీ. ప్రొఫెనోఫస్ లేదా డయోమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి

లివేరు ద్వారా మందు (=శీశీలి ఖీవవఎఱఅస్త్ర)

పెద్ద చెట్లకు పిచికారీ కష్టమైనప్పుడు,పెన్సిల్ లావున్న వేరును ఏటవాలుగా కత్తిరించాలి10 మి.లీ. కార్బెండిజమ్ ద్రావణం ఉన్న కవర్‌లో వేరును ముంచి కట్టాలి లేదా పెద్ద పాదులు చేసి

50 లీటర్ల నీటిలో 50 గ్రా. కార్బెండిజమ్ కలిపి

చెట్టు మొదళ్ళు తడిచేలా పోయాలి

లిపోషకాలతోనే పునరుజ్జీవనంలి

వ్యాధి బారిన పడిన చెట్టుకు అదనపు బలం అవసరం కాబట్టి

చెట్టు వయస్సును బట్టి

100 -- 500 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (మీఞా) ను చెట్టుకు అందించాలి

పొటాష్ చెట్టులో సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుంది..

ఈరోజు వేపను రక్షించలేకపోతే, రేపు మనమే రక్షణ కోసం వెతకాల్సి వస్తుంది.

ఔషధంగా మనల్ని కాపాడిన వేపౌపర్యావరణానికి ప్రాణం పోసిన వేపౌ

సంస్కృతికి ప్రతీకగా నిలిచిన వేపౌ

ఇప్పుడు మన చేతుల్లోనే తన భవితను పెట్టుకుంది.

ఇది ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు,మన అందరి సామూహిక బాధ్యత...

**ఒక వేప చెట్టును కాపాడితే,**
**ఒక కుటుంబం ఆరోగ్యాన్ని కాపాడినట్టే..**
**ఒక గ్రామం పచ్చదనాన్ని నిలబెట్టినట్టే..**
**ఒక తరం భవిష్యత్తును భద్రపరిచినట్టే..**
**వేపను కాపాడుదాం మన సంస్కృతిని రక్షించుకుందాం.**